జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 179 | హైదరాబాద్, సెప్టెంబరు 10 ఆదివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# తెలంగాణ ప్రజల కల ఇది..

## సంబరాలు చేసుకోవాలి.. గర్వపడుతున్నా: కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: ప్రతి ఏటా లక్షలమంది పాలమూరు ప్రజలు వలస పోయే పరిస్థితి ఉండేది . కానీ నేడు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే స్థాయి ప్రాజెక్టు ప్రారంభోత్సవం చేసుకుంటున్నాం.. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు.. పాలమూరుతో పాటు రంగారెడ్డి జిల్లా భూములకు సైతం నీళ్లు అందిస్తుంది.. అంటూ మంత్రి కే తారక రామారావు (కేటీఆర్) పేర్కొన్నారు. కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టు ఈనెల 16వ తారీఖున ప్రారంభించనుంది. లక్షన్నర మంది రైతుల సమక్షంలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను రాష్ట్ర సచివాలయంలో మంత్రి కేటీఆర్ సమీక్షించారు. ఈ సమావేశంలో మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లా మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, వివిధ శాఖల అధిపతులు, పూర్వ జిల్లా కలెక్టర్లు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. వలసల జిల్లాలో ఒకనాడు పడావుపడ్డ పాలమూరు జిల్లాను పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టు పచ్చగా చేస్తుందంటూ పేర్కొన్నారు. గోదావరిలో కాళేశ్వరం, కృష్ణాలో పాలమూరు–రంగారెడ్డి లాంటి గొప్ప ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం కట్టిందని కేటీఆర్ వివరించారు. సీతారామ ప్రాజెక్టు కూడా పూర్తి అయితే తెలంగాణ సాగునీటి రంగంలో ప్రాజెక్టులు.. సంతృప్త స్థాయిలో పూర్తి అవుతాయంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ నాయకత్వంలో **(మిగతా 2లో..)**



## చంద్రబాబు ఆరెస్ట్ ను ఖండించిన పురందేశ్వరీ

ఎన్టీఆర్ జిల్లా విజయవాడ: టీడీపీ అధినేత మాజీ సీఎం చంద్రబాబు నాయుడిని ఏపీ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేయడంతో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొ న్నాయి. మరోవైపు చంద్రబాబు అరెస్ట్ ను ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఖండించారు. ట్విట్టర్ ద్వారా ఆమె స్పందిస్తూ శనివారం నాడు చంద్రబాబును అరెస్ట్ చేయ డం జరిగిందని సరైన నోటీసు ఇవ్వకుండా, ఎఫ్ఐఆర్ లో పేరు పెట్టకుండా, వివరణ తీసుకోకుం డా, ప్రొసీజర్ ఫాలో కాకుండా ఆయనను అరెస్ట్ చేయడం సమర్థనీయం కాదని చెప్పారు.

## మోడీ దౌత్య నీతి కారణంగానే 'జీ-20 న్యూఢిల్లీ లీడర్స్ డిక్లరేషన్'..: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీ వేదికగా జీ20 సమావేశాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్నాయి. మొత్తం రెండు రోజుల సదస్సు శనివారం (సెప్టెంబర్ 9) ప్రారంభమైంది. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లోని సువిశాలమైన భారత్ మండపంలో ఈ సమావేశాలు జరుగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ , యూకే ప్రధాని రిషి సునక్‌తో సహా విదేశీ ప్రముఖులు, ప్రతినిధులు, ప్రపంచ నాయకులు ఈ సమావేశాల్లో పాల్గొంటున్నారు. సదస్సుకు విచ్చేసిన అతిరథమహారథులకు ప్రధాని నరేంద్ర మోడీ స్వాగతం పలికారు. కాగా జీ20 సమావేశాలతో ప్రపంచం దృష్టి మరొకసారి భారత్‌పై పడిందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి తెలిపారు. అలాగే ఆఫ్రికన్ యూనియన్‌కు జీ–20లో సభ్యత్వం కల్పించేందుకు మోడీ చేసిన కృషి అందరి ప్రశంసలు అందుకుంటుందన్నారు. ' ప్రపంచ ప్రభావవంతమైన నాయకులందరూ ప్రస్తుతం ఢిల్లీలో ఉండటంతో.. యావత్ ప్రపంచం దృష్టి భారత్‌పైనే ఉంది. 'వసుధైవ కుటుంబకం' స్ఫూర్తితో మనం నిర్వహిస్తున్న ఈ సమావేశాల ప్రారంభ సెషన్‌లోనే 55 దేశాల కూటమి అయిన ఆఫ్రికన్ యూనియన్‌కు జీ–20లో సభ్యత్వం కల్పించేందుకు చేసిన కృషి ప్రశంసలు అందుకుంటోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ దౌత్యనీతి, ప్రపంచాధినేతల్లో ఆయనకున్న ప్రత్యేక గౌరవం కారణంగా.. 'జీ–20 న్యూఢిల్లీ లీడర్స్ డిక్లరేషన్' ఏకాభిప్రాయంతో ఆమోదం పొందింది' అని కిషన్ రెడ్డి తెలిపారు. **(మిగతా 2లో..)**

## గ్రాండ్‌స్లామ్ విజయాల్లో మెద్వెదేవ్ రికార్డు..

**తొలి రష్యా ప్లేయర్‌గా ఘనత**



యూఎస్ ఓపెన్‌లో మూడో సీడ్ డానిల్ మెద్వెదేవ్ అదరగొట్టాడు. వరల్డ్ నంబర్ 1 కార్లోస్ అల్కరాజ్‌కు ఝలక్ ఇచ్చాడు. మూడోసారి యూఎస్ ఓపెన్ ఫైనల్లో అడుగుపెట్టాడు. మొత్తంగా మెద్వెదేవ్‌కు ఇది ఐదో గ్రాండ్‌స్లామ్ ఫైనల్. దాంతో, అత్యధిక గ్రాండ్ స్లామ్ ఫైనల్స్ చేరిన తొలి రష్యా ఆటగాడిగా మెద్వెదేవ్ రికార్డు సృష్టించాడు. తమ దేశానికే చెందిన మరాత్ సఫిన్‌ను వెనక్కి నెట్టాడు. సఫిన్ గతంలో నాలుగుసార్లు గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్ ఆడాడు. ఆర్థర్ ఆషే స్టేడియంలో మూడున్నర గంటల పాటు జరిగిన మ్యాచ్‌లో మెద్వెదేవ్ అల్కరాజ్‌కు షాకిచ్చాడు. టైటిల్ పోరులో నొవాక్ జకోవిచ్‌తో అతడు అమీతుమీ తేల్చుకోనున్నాడు. గతంలో రెండుసార్లు యూఎస్ ఓపెన్ ఫైనల్ చేరిన మెద్వెదేవ్ టైటిల్ **(మిగతా 2లో..)**

## బెయిలా..? జైలా..?

**20 ప్రశ్నలను చంద్రబాబు ముందుంచిన సిట్**



అమరావతి: స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడును సీఐడీ అరెస్ట్ చేసింది. నంద్యాల ఆర్.కే. ఫంక్షన్ హాల్ వద్ద చంద్రబాబును పోలీసులు అరెస్ట్ చేశారు. క్రైం నంబర్ 29/2021 కేసులో అరెస్ట్ చేసినట్లు సీఐడీ పోలీసులు తెలిపారు. 120(బి), 166, 167, 418, 420, 465, సెక్షన్ల కింద పోలీసులు అరెస్ట్ చేశారు. 468, 471, 409, 201,109 రెడ్ విత్ 34, 37 సెక్షన్ల కింద పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐడీ చట్టంలోని 12, 13(2) రెడ్ విత్ (1) (సి)(డి) సెక్షన్లను పోలీసులు చంద్రబాబుపై నమోదు చేశారు.

**20 ప్రశ్నలను చంద్రబాబు ముందుంచిన సిట్**

స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అరెస్ట్ చేసిన సీఐడీ తాడేపల్లిలోని సిట్ కార్యాలయాలకు తరలించారు. అక్కడ 20 ప్రశ్నలను చంద్రబాబు ముందుంచారు. వాటికి సమాధానం చెప్పలేదని, స్కామ్‌లో తనకు ఎలాంటి సంబంధం లేదని చెబుతున్నారని సిట్ తెలిపింది.

# జీ20 సదస్సును ప్రారంభించిన మోడీ




ఢిల్లీ : ప్రజాపాలన ప్రతినిధి: భారత్ తొలిసారిగా అతిథ్యమిస్తున్న జీ–20 శిఖరాగ్ర సదస్సు ఢిల్లీ వేదికగా అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రపంచ దేశాలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సదస్సు ప్రారంభించారు. తన ప్రసంగంతో మోడీ సదస్సును ప్రారంభించారు. ప్రారంభోపన్యాసంలో మోడీ మొరాకోలో సంభవించిన భూకంపంపై స్పందించారు. మొరాకోలో భూకంపం సంభవించడం చాలా విచారకరమని ప్రధాని మోడీ అన్నారు. భూకంపంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రకతి విపత్తులో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం ప్రకటించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో మొరాకోకు భారత్ అండగా ఉంటుందని తెలిపారు. అంతకుముందు జీ–20 సదస్సు జరిగే భారత్ మండపం వద్ద.. ప్రపంచ నేతలకు ప్రధాని మోడీ స్వయంగా స్వాగతం పలికారు.

# ఉక్రెయిన్ యుద్ధానికి ఫుల్‌స్టాప్ పెట్టాలి..

**ఢిల్లీ డిక్లరేషన్‌కు జీ–20 దేశాల ఏకాభిప్రాయంతో ఆమోదం**




ఇది యుద్ధకాలం కాదు.. ఉక్రెయిన్ యుద్ధానికి ఫుల్‌స్టాప్ పెట్టాలి.. అణ్వాయుధాలను ఎవరు ప్రయోగించరాదు.. ప్రపంచశాంతికి అన్ని దేశాలు కట్టుబడి ఉండాలన్న ఢిల్లీ డిక్లరేషన్‌కు జీ–20 దేశాలు ఏకాభిప్రాయంతో ఆమోదం తెలిపాయి. ఢిల్లీ భారత్ మండపంలో జరిగిన జీ20 శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ డిక్లరేషన్ ప్రకటించారు. ఢిల్లీ డిక్లరేషన్‌తో రష్యా–ఉక్రెయిన్ యుద్ధంపై ఎట్టకేలకు ఏకాభిప్రాయం వచ్చింది. అందరికీ ఆమోదయోగ్యమైన అంశాలను మాత్రమే ఇందులో చేర్చారు. ఆహార కొరతను ఎదుర్కోవడం, అణ్వాయుధ వినియోగాన్ని వ్యతిరేకించడం లాంటి అంశాలకు డిక్లరేషన్‌లో అత్యంత ప్రాధానత్యను ఇచ్చారు. తీర్మానానికి ఆమోదం తెలిపిన సభ్యదేశాలకు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలిపారు. **(మిగతా 2లో..)**



## తెలంగాణ ప్రజల కల ఇది..

(మొదటి పేజీ తరువాయి)

కట్టిన ప్రాజెక్టులను చూసి కేవలం తెలంగాణ బిడ్డగానే కాకుండా భారత దేశ పౌరుడిగా కూడా గర్వంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణం వెనక 2001 నుంచి కన్న తెలంగాణ ప్రజల కల ఇదని మంత్రి కేటీఆర్ తెలిపారు. ఉద్యమ కాలం నుంచి కేసీఆర్ ఆలోచనల మేరకు రూపుదిద్దుకున్న గొప్ప ప్రాజెక్టు పాలమూరు-రంగారెడ్డి అని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రజలు పడిన కష్టాలను తీర్చే గొప్ప ప్రాజెక్టు ఇదన్నారు. అనేక అడ్డంకులను దాటుకుని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టుదలతో పూర్తయిన ప్రాజెక్టు ఇదని తెలిపారు.

## గ్రాండ్‌స్లామ్ విజయాల్లో మెద్వెదేవ్ రికార్డు..

(మొదటి పేజీ తరువాయి)

అందుకోలేకపోయాడు.

డానిల్ మెద్వెదేవ్, మరాత్ సఫిన్

దాంతో, ఈసారి ఎలాగైనా ట్రోఫీ అందుకోవాలనే కసితో ఉన్నాడు. 2017లో మెద్వెదేవ్ వింబుల్డన్ చాంపియన్‌గా అవతరించాడు. ఆ తర్వాత పలుమార్లు టైటిల్‌కు చేరువగా వచ్చినా నిరాశే ఎదురైంది. అయితే.. ఈ ఏడాది 23వ గ్రాండ్‌స్లామ్‌తో రికార్డు నెలకొల్పిన జకోవిచ్‌ను ఓడించడం అతడికి అంత ఈజీ కాదు. వింబుల్డన్ ఫైనల్లో అల్కరాజ్ చేతిలో కంగుతిన్నజకో సిన్సినాటి మాస్టర్స్ టైటిల్ సాధించి ఫామ్ చాటుకున్నాడు. జకోవిచ్, మెద్వెదేవ్ ఇప్పటివరకూ 14 సార్లు తలపడ్డారు. అయితే.. జకో 9 విజయాలతో అతడి పైచేయి సాధించాడు. ఈసారి ఫలితం ఎలా ఉండనుంది? అనేది ఆసక్తికరంగా మారింది.

## మోడీ దౌత్య నీతి కారణంగానే 'జీ-20 న్యూఢిల్లీ లీడర్స్ డిక్లరేషన్'..: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

అలాంటి నేతలు దేశానికి అవసరం లేదు..

ఇదే సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు కిషన్ రెడ్డి. 'రాహుల్ గాంధీ విదేశాల్లో కూర్చుని భారతదేశ సామర్థ్యంపై, భారతీయులపై అర్థరహితమైన, అసంబద్ధమైన విమర్శలు, దుష్ప్రచారం చేస్తున్నారు. ప్రధాని మోదీపై ఆయనకు, ఆయన కుటుంబానికి ఉన్న కోపాన్ని.. క్రమంగా దేశం పట్ల ద్వేషంగా మార్చుకున్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి, వారి మేధోవర్గానికి భారతదేశ ప్రయోజనాలపై ఏమాత్రం ఆసక్తి లేదు. భారతదేశానికి.. తన ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేసే ఓ బాధ్యతాయుతమైన విపక్షం కావాలి. అంతే కానీ.. తమ వ్యక్తిగత ప్రయోజనాలను కాపాడుకునేందుకు దేశ ప్రతిష్ఠను దిగజార్చే స్వార్థపూరిత రాజకీయ నాయకులు మన దేశానికి ఎంతమాత్రం అవసరం లేదు' అంటూ విమర్శలు గుప్పించారు.

## ఉక్రెయిన్ యుద్ధానికి ఫుల్‌స్టాప్ పెట్టాలి..

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రభావవంతమైన గ్రూప్‌లోని సభ్య దేశాలు 'న్యూ ఢిల్లీ లీడర్స్ సమ్మిట్ డిక్లరేషన్'ను ఏకగ్రీవంగా ఆమోదించిన జి20 సమ్మిట్‌లో భారతదేశం శనివారం పెద్ద విజయాన్ని సాధించింది. ఈ మేనిఫెస్టోకు సంబంధించి సభ్య దేశాలు ఏకాభిప్రాయానికి వచ్చాయంటూ గతంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ఇక్కడ 'భారత్ మండపం'లో జరిగిన సమ్మిట్ రెండవ సెషన్‌ను ఉద్దేశించి ప్రధాని మోదీ జి20 నాయకులతో మాట్లాడుతూ, "మా బృందం కృషి, మీ సహకారం కారణంగా.. 'న్యూఢిల్లీ జి 20 లీడర్స్ సమ్మిట్ ఏకాభిప్రాయానికి ఒక శుభవార్త వచ్చింది. 'డిక్లరేషన్'పై చేరుకుంది. ఇక్కడ జరిగిన చారిత్రాత్మక జి-20 శిఖరాగ్ర సమావేశం అనేక తొలినాళ్లకు నాంది పలికింది. భారతదేశ అధ్యక్షునిగా ఇది మొదటి శిఖరాగ్ర సమావేశం అయితే, ప్రపంచంలోని అనేక పెద్ద సవాళ్లు, ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు కోసం 73 తీర్మానాలు ఆమోదించబడ్డాయి. శిఖరాగ్ర సమావేశంలో దీనిని మరే ఇతర దేశం ఆమోదించలేదు. భారత్ అధ్యక్షతన జరిగిన జీ20 సదస్సు మొత్తం 112 డిక్లరేషన్‌లను విడుదల చేసింది. వాటిలో 73 డిక్లరేషన్లను ప్రపంచ నాయకులందరూ ఆమోదించగా.. 39 డిక్లరేషన్లను పత్రానికి జోడించి సమర్పించారు. ఇవన్నీ గుర్తింపు పొందినవే కావడం గమనార్హం. వీటన్నింటిని బట్టి చూస్తే భారతదేశంలో ఏడాది కాలంగా జరుగుతున్న అనేక సమావేశాలు ఫలప్రదంగా మారాయి. గత సంవత్సరం (2022) ఇండోనేషియాలో జరిగిన జి20 సదస్సులో 27 డిక్లరేషన్‌లు జరిగాయి. రికార్డు స్థాయిలో 23 తీర్మానాలు ఆమోదించబడ్డాయి. 2021లో ఇటలీలో జరిగిన జీ20 సదస్సులో 36 తీర్మానాలను ఆమోదించడంతోపాటు 29 పత్రాలను సమర్పించడంతోపాటు 65 ప్రకటనలు చేశారు. జీ20 సదస్సు చరిత్రలో ఇదే అత్యధికం. ఇప్పుడు భారత అధ్యక్షతన జరిగిన శిఖరాగ్ర సదస్సు 112 డిక్లరేషన్లను జారీ చేసి చరిత్ర సృష్టించింది. చారిత్రాత్మక ఇండియా మిడిల్ ఈస్ట్ - యూరోపియన్ ఎకనామిక్ కారిడార్‌కు జీ-20 సదస్సు ఆమోదముద్ర వేసింది. భారత్, యూఏఈ , సౌదీ అరేబియా దేశాలతో కలిసి యూరోపియన్ దేశాలు త్వరలో ఎకనామిక్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించాయి. ఈ కారిడార్ ఏర్పాటుతో వివిధ దేశాల మధ్య వాణిజ్యం పెరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్. న్యూఢిల్లీలో సమ్మిట్ తొలిరోజు సెషన్ ప్రారంభం కాగానే ఆఫ్రికన్ యూనియన్ చీఫ్‌ను జీ20లో శాశ్వత సభ్యుడిగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. యూనియన్ ఆఫ్ కొమొరోస్ ప్రెసిడెంట్, ఆఫ్రికన్ యూనియన్ చైర్‌పర్సన్ అజాలి అసోమాని జి20లో శాశ్వత సభ్యులు అయ్యారు.

# 1600 కోట్లతో తబ్రీడ్ పెట్టుబడులు

హైదరాబాద్, సెప్టెంబర్ 9, :ప్రపంచ ప్రఖ్యాత శీతలీకరణ కార్యకలాపాల సంస్థ తబ్రీడ్ తెలంగాణ రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు ప్రణాళికను ప్రకటించింది. తంబీద్ సంస్థ వాణిజ్య, ఇతర రంగాల శీతలీకరణ కార్యక్రమాలకు పేరుగాంచింది. ఈ సంస్థ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక పార్కుల అభివృద్ధిలో భాగంగా చేపట్టే కూలింగ్‌న్ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణం కోసం దాదాపు 1600 కోట్ల రూపాయల మేర పెట్టుబడులు పెట్టి ఆయా పారిశ్రామిక పార్కులకు శీతలీకరణ వసతులను అందించనున్నది. సంస్థ హైదరాబాద్ ఫార్మసిటీ తో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక పార్కుల అవసరాల మేరకు ఈ కూలింగ్‌న్ఫ్రాస్ట్రక్చర్ను అభివృద్ధి చేయనున్నది. ఈ మౌలిక వసతుల కల్పన వలన పారిశ్రామిక పార్కులకు అవసరమైన కూలింగ్, స్టోరేజ్ అవసరాలను తీర్చేందుకు అవకాశం కలుగుతుంది. ఈ మేరకు సంస్థ లక్ష 25 వేల రిఫ్రిజిరేషన్ టన్నుల కూలింగ్ మౌలిక వసతులను తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చేస్తుంది. దీని వలన 24 మిలియన్ టన్నుల కార్బన్ డై యాక్సైడ్ ఉద్గారాలను తగ్గించేందుకు వీలు కలుగుతుంది. ఈ లక్ష్యం పూర్తయితే ఆసియా ఖండంలోనే జీవించేందుకు, పని చేసేందుకు అత్యుత్తమ నగరంగా హైదరాబాద్ అగ్రస్థానంలో నిలవబోతున్నది. ఈ సంస్థతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఈ కూలింగ్ సొల్యూషన్స్ మౌలిక వసతుల వలన బహుముఖ ప్రయోజనాలు కలగనున్నాయి. ఒకవైపు పర్యావరణ పరిరక్షణ కాలుష్య నియంత్రణ లక్ష్యాల మేరకు దాదాపు 6800 గిగా వాట్ల కరెంటుతో పాటు 41,600 మెగా లీటర్ల నీటిని పారిశ్రామిక రంగంలో పొదుపు చేసేందుకు అవకాశం కలుగుతుంది. దీంతోపాటు ఆరు పాయింట్ రెండు మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను అరికట్టేందుకు వీలు కలుగుతుంది. ప్రభుత్వం ఈ సంస్థతో కలిసి చేపడుతున్న ఈ మౌలిక వసతుల కల్పన వలన ముఖ్యంగా ఫార్మా రంగంలో ఉన్న బల్క్ డ్రగ్ తయారీ కేంద్రాలకు స్వచ్ఛమైన హరితమైన పరిష్కారాలు లభించే అవకాశం ఏర్పడుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సైబరాబాద్ వంటి కమర్షియల్ డిస్ట్రిక్ట్ (నిర్దేశిత వాణిజ్య ప్రాంతాలు) తో పాటు రానున్న ప్రాంతాలలోనూ 2 మెగావాట్ల మేర విద్యుత్ డిమాండ్ ను తగ్గించేలా కార్బన్ డయాక్సైడ్ య ఉద్గారాలను తగ్గించేలా సుదీర్ఘకాలం పాటు ఈ కూలింగ్ పరిష్కారాలను అందించేలా అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీంతో సుదీర్ఘకాలంలో హైదరాబాద్ నగరంలో కాలుష్యము మరియు ఉష్ణోగ్రతలు తగ్గి అత్యుత్తమ నగరాలకు కావలసిన అనుకూల వాతావరణం ఏర్పడుతుందని ఆశాభావాన్ని ఈ సందర్భంగా సంస్థ వ్యక్తం చేసింది. తెలంగాణ రాష్ట్రంలో భారీగా కొనసాగుతున్న పారిశ్రామికీకరణ, వేగంగా విస్తరిస్తున్న వ్యాపార వాణిజ్య ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని సస్టైనబుల్ భవిష్యత్తు కోసం ఈరోజు జరిగిన అవగాహన ఒప్పందం ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. కార్బన్ ఉద్గారాలను తగ్గిస్తూ, ప్రస్తుత మరియు భవిష్యత్తు పరిస్థితులకు అనుగుణంగా స్థానిక పరిస్థితులకు అనుకూలంగా అమలు చేసేందుకు వీలైన డిస్టిక్ కూలింగ్‌న్ఫ్రాస్ట్రక్చర్, తక్కువ విద్యుత్ శక్తిని ఉపయోగించుకునే కూలింగ్ పరిష్కారాలను, కూల్ రూఫ్ పాలసీ వంటి విధానాల ద్వారా తెలంగాణ రాష్ట్రం 2047 నాటికి నెట్ జీరో లక్ష్యాన్ని అందుకునే దిశగా ముందుకు పోతున్నదని మంత్రి కేటీఆర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన ఈ అవగాహన ఒప్పందం తెలంగాణ రాష్ట్ర మాత్రమే కాకుండా భారత దేశ సస్టైనబుల్‌న్ఫ్రాస్ట్రక్చర్ రంగంలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని సంస్థ చైర్మన్ ఖాలిద్ అబ్దుల్లా అల్ ఖుబాసి తెలిపారు. తమ సంస్థకు డిస్ట్రిక్ట్ కూలింగ్ రంగంలో ఉన్న అపారమైన అనుభవము సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అవసరాల కోసం ఉపయోగిస్తామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద కాలుష్య రహిత ఫార్మసిటికల్ క్లస్టర్ హైదరాబాద్ ఫార్మాసిటీ తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని ఇతర పారిశ్రామిక పార్కులు, వాణిజ్య ప్రాంతాలకు అవసరం అయినా అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానం కలిగిన తమ కూలింగ్ టెక్నాలజీలను అందిస్తామన్నారు. పారిశ్రామిక మరియు వాణిజ్య రంగాలు కలిగించే కాలుష్యానికి ప్రధాన కారణం అవి వాడే కూలింగ్ టెక్నాలజీలు అని వాటి ద్వారానే భారీ ఎత్తున కార్బన్ ఉద్గారాలు వెలువడతాయని అయితే ఈరోజు జరిగిన అవగాహన ఒప్పందం మేరకు ప్రపంచంలోనే అత్యుత్తమ స్థాయి కూలింగ్ పరిష్కారాలను తెలంగాణకు తీసుకురావడం ద్వారా నెట్ జీరో ఉదారాల విషయంలో తెలంగాణ తన లక్ష్యాన్ని అందుకుంటున్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈరోజు తమ సంస్థతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్న తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రాం ఇండియా హెడ్ అతుల్ బగాయి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం పైన ప్రశంసలు కురిపించారు. ఊఖ28 ద్వారా అంతర్జాతీయ కూలింగ్ ప్లెడ్జ్ కార్యక్రమాన్ని యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్మెంట్ ప్రోగ్రాం చేపట్టిందని ఇందులో భాగంగా ప్రపంచ దేశాలని అత్యుత్తమ కూలింగ్ విధానాల ద్వారా కార్బన్ ఉద్గారాలను తగ్గించాలని లక్ష్యం మేరకు పనిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాయన్నారు.

## తుక్కుగూడ సభకు అనుమతి నిరాకరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 9, :తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి వరుస దెబ్బలు తగులుతున్నాయ్. అడుగడుగునా ఆటంకాలు ఎదురవుతున్నాయి. ఈ నెల 17న ఎన్నికల సమరశంఖం పూరించేందుకు, పరేడ్ గ్రౌండ్‌లో సభ నిర్వహణ కోసం దరఖాస్తు చేసుకుంది. అదే రోజు ఇతర రాజకీయపార్టీల సభలు ఉండటంతో.. సభ ఏర్పాటుకు అధికారులు అనుమతి నిరాకరించారు. తుక్కుగూడలో నిర్వహించబోయే జయభేరి సభకు అధికారులు అనుమతి నిరాకరించారు. హస్తం పార్టీ దరఖాస్తు చేసుకున్న స్థలం, దేవాదాయ శాఖ భూమి కావడంతో రాజకీయ సభలకు అనుమతి ఇచ్చేది లేదని అధికారులు స్పష్టం చేశారు. సీడబ్ల్యూసీ సమావేశాల తర్వాత కాంగ్రెస్? పార్టీ జయభేరీ సభకు ఏర్పాట్లు చేసుకుంటోంది. పరేడ్ గ్రౌండ్ లో అనుమతి నిరాకరించడంతో, తుక్కుగూడలో నిర్వహించాలని హస్తం పార్టీ భావించింది. తుక్కుగూడ వద్ద యాభై ఎకరాలకుపైగా భూమిలో సభ ఏర్పాటు కోసం కాంగ్రెస్ దరఖాస్తు చేయగా.. అధికారులు అనుమతి నిరాకరించారు. దీంతో కాంగ్రెస్ నాయకులు ప్రత్యామ్నాయ స్థలాన్ని పరిశీలిస్తున్నారు. సభ నిర్వహించే స్థలం దేవాదాయశాఖకు చెందిన భూమి కావడంతో...రాజకీయ సభలకు అనుమతి ఇవ్వలేమని దేవాదాయశాఖ తెలిపింది. ప్రైవేట్ స్థలాన్ని లీజుకు తీసుకొని...ఏర్పాట్లు చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. సెప్టెంబర్? 16న హోటల్? తాజాకృష్ణలో కాంగ్రెస్? ఉన్నత స్థాయి సమావేశాలు.. కాంగ్రెస్ వర్కింగ్ సమావేశం జరగనుంది. కాంగ్రెస్? అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ ?గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఇతర రాష్ట్రాల పీసీసీ నేతలు, సీఎల్పీ నేతలు హాజరుకానున్నారు. ఈ నెల 16, 17న నిర్వహించబోయే సీడబ్ల్యూసీ సమావేశాలకు, జయభేరి బహిరంగసభకు భద్రత కల్పించాలని డీజీపీ అంజనీకుమార్‌ను కోరారు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి. పరేడ్ గ్రౌండ్?లో సభ పెట్టుకోవాలని దరఖాస్తు చేసుకుంటే.. దానిని కాంగ్రెస్‌కు ఇవ్వకుండా బీజేపీ, బీఆర్ఎస్ కుట్ర చేశాయని రేవంత్?రెడ్డి ఆరోపించారు. మరోవైపు అధికార బీఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉన్న పలువురు కీలక నేతలు...కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు ముహూర్తం దాదాపుగా ఖరారైంది. ఈ నెల 17న హైదరాబాద్‌లో సోనియాగాంధీ హాజరయ్యే బహిరంగసభలోనే కాంగ్రెస్ కండువా కప్పుకునే అవకాశం ఉంది. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతురావుతో పాటు బీజేపీ బహిష్కృత నేత యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హస్తం కండువా కప్పుకోనున్నారు. బీఆర్?ఎస్?కి చెందిన ఓ ఎమ్మెల్యే, మరో మాజీ మంత్రి సహా పలువురిని బహిరంగ సభ వేదికగా పార్టీలో చేరనున్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఆయన కుమారుడు రోహిత్‌ల చేరిక ఖరారైంది. మైనంపల్లితో మొదట పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చర్చించారు. ఆ తర్వాత కేసీ వేణుగోపాల్ వద్ద తుది నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మల్కాజిగిరి, మెదక్ అసెంబ్లీ స్థానాలను కేటాయించడానికి కాంగ్రెస్ అంగీకరించినట్లు సమాచారం. బీజేపీ తరఫున గెలుపొందిన యెన్నం శ్రీనివాసరెడ్డి ఈ నెల 17నే కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉంది. కొంతకాలంగా ఈయన కాంగ్రెస్ నాయకులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

## జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వేణు (35)అనే వ్యక్తి దారుణ హత్య

జవహర్ నగర్ (ప్రజాపాలన ప్రతినిధి) : జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నరసింహస్వామి గుట్ట దగ్గర నివసించే వేణు అనే వ్యక్తిని ప్లాన్ చేసి చెన్నాపురం చెరువు వద్ద కారుతో ఢీకొని ఏం జరిగిందని తెలుసుకునేలోపే గుర్తు తెలియని వ్యక్తులు గొంతు కోసి హత్య చేసిరంటు స్థానికుల సమాచారం. స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసుకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. హత్య జరిగిన ప్రదేశంలో ఘటనకు వాడిన కారుని గొంతు కోసిన కత్తులను నిందితులు అక్కడే వదిలి వెళ్లారు. పాత కక్షల కారణంగానే హత్య జరిగిందని స్థానికులలో పలు అనుమానాలు వ్యక్తపరిచారు. పోలీసుల బందోబస్తు మరియు ఫారెన్సిక్ టీం తో పరిశీలిస్తు



అన్ని కోణల్లో విచారణ జరుపుతున్నారు. అనంతరం వేణు మృతదేహాని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. హత్యకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ లోకి మైనంపల్లి, తుమ్మల..?




హైదరాబాద్, సెప్టెంబర్ 9, :బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎమ్మెల్యే, మరో సారి టిక్కెట్ పొందిన మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్ లో చేరనున్నట్లుగా తెలుస్తోంది. తన కుమారుడు రోహిత్‌కి మెదక్ అసెంబ్లీ టిక్కెట్ ఇవ్వకపోవడంతో ఆయన అసంతృప్తికి గుర్యయారు. తనకు రెండు టిక్కెట్లు ఇస్తే కాంగ్రెస్ లో చేరుతాననే ప్రతిపాదన పెట్టడంతో కాంగ్రెస్ అంగీకరించినట్లుగా తెలుస్తోంది. అన్ని చర్చలు పూర్తి కావడంతో మైనంపల్లి హస్తం గూటికి చేరేందుకు ముహూర్తం కూడా ఖరారు చేసుకున్నట్లు చెబుతున్నారు. ఈ నెల 17న మైనంపల్లి హన్మంతరావు, రోహిత్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారని ప్రచారం సాగుతోంది. తన కుమారుడికి మెదక్ నుంచి బీఆర్ఎస్ టికెట్ కేటాయించపోవడంతో ఆ పార్టీపై మైనంపల్లి తిరుగుబాటు చేశారు. మంత్రి హరీష్ రావుపై తిరుమల వేదికగా ఆయన చేసిన తీవ్రమైన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపాయి. దీంతో మైనంపల్లిపై బీఆర్ఎస్ వేటు వేస్తుందనే ప్రచారం నడిచింది. ఈ క్రమంలో మైనంపల్లిని తమవైపుకు తిప్పుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఇటీవల మైనంపల్లితో టీ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భేటీ అయినట్లు తెలుస్తోంది. ఆ తర్వాత హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో చర్చించిన తర్వాత మైనంపల్లి చేరిక ఖరారైనట్లు సమాచారం. మైనంపల్లికి కాంగ్రెస్ బంపర్ ఆఫర్ ఇచ్చినట్లు ఆ పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మల్కాజ్‌గిరి టికెట్ హన్మంతరావు, మెదక్ నుంచి రోహిత్‌కు టికెట్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. ఆ హామీతోనే మైనంపల్లి హస్తం గూటికి చేరుతున్నట్లు అనుచరులు చెబుతున్నారు. బీఆర్ఎస్ నుంచి మెదక్ టికెట్ ఇప్పటికే పద్మా దేవేందర్ రెడ్డికి ఫిక్స్ చేయడంతో.. తన కుమారుడిని ఎలాగైనా వచ్చే ఎన్నికల్లో పోటీలోకి దింపాలని మైనంపల్లి భావిస్తున్నారు. మెదక్ టికెట్ ఇచ్చేందుకు కాంగ్రెస్ ఓకే చెప్పడంతో వెంటనే చేరేందుకు సిద్ధమవుతున్నారు. బీఆర్ఎస్‌ను వీడటంపై ఇప్పటికే మైనంపల్లి హింట్ ఇచ్చారు. తాను బెజవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వెళ్తున్నానని, వచ్చిన తర్వాత నిర్ణయం ప్రకటిస్తానంటూ ఇటీవల ఓ కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. గత కొంతకాలంగా బీఆర్ఎస్‌కు దూరంగా ఉంటున్న మైనంపల్లి.. ఆ పార్టీ కార్యక్రమాల్లో ఎక్కడా పాల్గొనడం లేదు. ఆ పార్టీ శ్రేణులతో కూడా టచ్‌లో ఉండటం లేదు. అయితే మైనంపల్లిని బీఆర్ఎస్ అగ్రనేతలు బుజ్జగిస్తారని చెబుతున్నారు.

## మంత్రి కేటీఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన బండారి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, సెప్టెంబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) :డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పురపాలక శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు ఇటీవల అమెరికా పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని వచ్చిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా కేటీఆర్ బండారి లక్ష్మారెడ్డిని అభినందించారు. రాబోవు ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గం నుండి లక్ష్మారెడ్డి భారీ మెజారిటీతో గెలవాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

## భరత్ విద్యాసంస్థలలో ఘనంగా తెలంగాణా భాషా దినోత్సవ వేడుకలు



మధిర సెప్టెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోభరత్ విద్యా సంస్థలలో శనివారం తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి పాల్గొన్నారుకాళోజీ నారాయణరావు 109వ జయంతి సందర్భంగా జరుపుకునే ఈ తెలంగాణ భాష దినోత్సవ కార్యక్రమంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ భాషాభివృద్ధికి వారు చేసిన సేవలను గురించి కొనియాడుతూ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,డీన్ రవీందర్ రెడ్డి,ఉమా,స్రవంతి,నాగరాజు,అజీమ్ ,పాషా,గణేష్,త్రివేణి,శశికళ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో బిసిలకు తీరని అన్యాయం

**ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు**



సంగారెడ్డి, ప్రజాపాలన ప్రతినిధి: బిఆర్ఎస్ పార్టీలో బిసిలకు తీరని అన్యాయం జరిగిందని మున్సిపల్ కౌన్సిలర్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు అన్నారు. సంగారెడ్డిలోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే టికెట్ల విషయంలో ముదిరాజులకు ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం తీవ్ర నిరాశకు గురి చేసిందని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీని పటిష్టం చేయడంలో ఎంతో కష్టపడి పనిచేసినప్పటికి పార్టీలో తమకు గుర్తింపు లభించలేదన్నారు. ఈ విషయమై బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 11న సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియంలో బిజెపి అగ్రనేతల సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.

## వెల్స్పున్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ సహకారంతో ఉచిత మందుల పంపిణీ.**




చేవెళ్ల సెప్టెంబర్ 09,(ప్రజాపాలన): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంవెల్స్పున్ ఫౌండేషన్ ఫర్ హెల్త్ అండ్ నాలెడ్జ సహకారం తో పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ వారు చేవెళ్ల మండలంలోని గుండాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ప్రణ తి రెడ్డి ప్రారంభించారు.. అనంతరం గ్రామ సర్పంచ్ ప్రణతి రెడ్డి మాట్లాడుతూ గుండాల గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అనంతరం ఈ వైద్య శిబిరాన్నికి దాదాపు 267 మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకోగా ,41 మంది ఆపరేషన్ చేయవలసిందిగా అందులో ఎక్కువ శాతం 50 సంవత్సరాల పైబడిన వ్యక్తులు ఉన్నట్టు వైద్య బృందం తెలియజేశారు . పరీక్షల అనంతరం ఎక్కువ మోకాళ్ల నొప్పులు కంటి సమస్యలు ఎక్కువగా ఉన్నట్టు గుర్తించారు. ఈ మోకాల సమస్యలు ఉన్న వ్యక్తులకు పట్నం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత ఆపరేషన్ చేయిస్తామని హాస్పిటల్ వాళ్ళు తెలిపాయి. ఈ యొక్క కార్యక్రమాలలో వెల్స్పున్ ఫౌండేషన్ ఫర్ హెల్త్ అండ్ నాలెడ్జి జిఎం సురేఖ ప్రాజెక్టు మేనేజర్ బి భద్రయ్య పట్నం మహేందర్ రెడ్డి హాస్పిటల్ డీజీఎం డాక్టర్ సుమన్ కుమార్, నీరజ ఇతర వైద్య బృందం. తదితరులు పాల్గొన్నారు...

## ఈ నెల 11 నుండి అంగన్వాడి ఉద్యోగుల రాష్ట్ర వ్యాప్త సమ్మె

**సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**



మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 09, ప్రజాపాలన : ఈ నెల 11 నుండి అంగన్వాడి ఉద్యోగుల రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని శనివారం గోడ ప్రతులను విడుదల చేసిన సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్. అనంతరం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ముఖ్య నాయకుల సమావేశం బెల్లంపల్లి సి ఐ టి యు కార్యాలయంలో కామ్రేడ్ ఈ భానుమతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని సంబంధిత శాఖ మంత్రి కమిషనర్ తో సంఘాలుగా చర్చలు జరిగినప్పటికి నేటికీ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించక పోవడంతో సమ్మెబాట పట్టడం జరిగిందని ప్రస్తుతం జిల్లాలోని ఐసిడిఎస్ అధికారులు సమ్మెకు వెళ్లొద్దని బెదిరింపులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు ఈ బెదిరింపులకు ఈ భయభ్రాంతులకు భయపడేది లేదు సమ్మె అనేది మ హక్కు అని అన్నారు. జిల్లాలలో ఉన్న అంగన్వాడీ ఉద్యోగులు అందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారం అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు అనురాధ సత్యవతి శంకరమ్మ సంగీత భాగ్య రాజేశ్వరి ప్రసన్న అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు



మేడిపల్లి, సెప్టెంబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి) :కార్మికశాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి జన్మదిన వేడుకలను మల్లారెడ్డి యూనివర్సిటీలో ఘనంగా జరుపుకున్నారు. మంత్రి మల్లారెడ్డి జన్మదిన వేడుకల్లో ఉప్పల్ అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, జవహర్ నగర్ కార్పొరేటర్ మునిగల సతీష్ కుమార్ మేరు, నాయకులు సాయి జన్ శేఖర్, ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డిని ఆయన నివాసములో కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వెంకటరామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కూకుట్ల నరోత్తం రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీధర్, సురేష్, కోశాధికారి యాదగిరి, సలహాదారులు చంద్రమౌళి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## భగీరథ కార్మికుల సమస్య పరిష్కరించాలి

**8వ రోజుకు చేరిన కార్మికుల సమ్మె**

**కాంగ్రెస్ నాయకులు అజ్మీర శ్యామ్ నాయక్ మద్దతు**



ఆసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 9 (ప్రజాపాలన,ప్రతినిధి) : మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శి అల్లూరి లోకేష్, లింగయ్య,లు కోరారు. శనివారం కార్మికులు చేస్తున్న సమ్మె 8వ రోజుకు చేరుకున్నాయి. వీరి సమ్మెకు కాంగ్రెస్ నాయకులు అజ్మీర శ్యాం నాయక్ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 60 ను అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించి, రెగ్యులరైజేషన్ చేయాలన్నారు, పెండింగ్లో ఉన్న నాలుగు నెలల జీతాలను ఇవ్వాలని, ప్రతి కార్మికునికి సంబంధింత అధికారులే గుర్తింపు కార్డులు ఇవ్వాలని, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు రూ 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, కార్మికులకు కనీస వేతనం రూ26 వేలు ఇవ్వాలని, కార్మికులను యాజమాన్యం బెదిరింపులు, తొలగించాలనుఅరికట్టాలని, తదితర డిమాండ్స్ చేయడం జరిగిందన్నారు. ఈ డిమాండ్లపై సంబంధిత కంపెనీ యాజమాన్యం స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులురాజేష్, ప్రేమ్ దాస్, రాహుల్, శ్రీనివాస్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు మంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజేందర్**



అసిఫాబాద్ జిల్లా సెప్టెంబర్ 9 (ప్రజాపాలన,ప్రతినిధి) : గ్రామపంచాయతీ కార్మికులకు మంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు జె రాజేందర్ డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత ఇన్సూరెన్స్ సౌకర్యం, జీవో నెంబర్ 51ను సవరించి మల్టీ విధానాన్ని రద్దు చేయాలని, 34 రోజులు సమ్మె చేశారని అన్నారు. మంత్రి స్పందించి డిమాండ్లు న్యాయమైనవేనని, ప్రభుత్వంతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. మంత్రి హామీ మేరకు తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేశామని, ఇప్పటివరకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని, లేనియెడల మరో పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ యూనియన్ జిల్లా కార్యదర్శి పెరిక శ్రీకాంత్, నాయకులు మాట్ల రాజు, సమ్మయ్య,లు పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మేయర్ జక్క వెంకట్ రెడ్డి కార్పొరేటర్లు నాయకులు



మేడిపల్లి, సెప్టెంబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి):కార్మికశాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి జన్మదిన వేడుకలను మల్లారెడ్డి యూనివర్సిటీలో ఘనంగా జరుపుకున్నారు. మంత్రి మల్లారెడ్డి జన్మదిన వేడుకల్లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కౌడే పోచయ్య, నవీన్ రెడ్డి, అమర్ సింగ్, మద్ది యుగంధర్ రెడ్డి, నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి, బండి సతీష్ గౌడ్ పాల్గొని మంత్రి మల్లారెడ్డికి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి కేటీఆర్ ను కలిసిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య




చేవెళ్ల సెప్టెంబర్ 09(ప్రజాపాలన):తెలంగాణ రాష్ట్ర ఐటీ అండ్ పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ వచ్చిన సందర్భంగాశ్రుకవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపిన లిచేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య.


మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం


ఆదివారం 10, సెప్టెంబరు 2023

# ఏ వెలుగులకు ఈ 'ఏకత్వం'?

మీరు అమితంగా పట్టించుకునే ఒక సమస్య గురించి చెప్పండి? ఎంతో మంది స్త్రీ పురుషులకు నేను ఈ ప్రశ్న వేశాను. ఇంచుమించు ప్రతీ ఒక్కరూ తాము ఎక్కువగా పట్టించుకునేది, తమను అమితంగా కలవరపరుస్తున్న ఒక సమస్య లేదా విషయం గురించి మాత్రమే కాకుండా రెండు లేదా మూడింటి గురించి చెప్పారు. ఇది అర్థం చేసుకోదగినదే. మరి ఒక మాతృమూర్తి (గృహిణి) కేవలం ద్రవ్యోల్బణం గురించి మాత్రమే ప్రస్తావించి, తన బిడ్డ భద్రతను ఎలా ఉపేక్షిస్తారు? ఒక పారిశ్రామిక కార్మికుడు ఉద్యోగ భద్రత గురించి మాత్రమే చెప్పి, తన నివాస ఇరుగు పొరుగు ప్రదేశాలలో పెచ్చరిల్లుతున్న మూక హింసాకాండను ఎలా విస్మరిస్తాడు? వివాహం చేసుకోదలిచిన యువ ప్రేమికులు తమ తల్లిదండ్రుల అనుమతి విషయమై సందేహాలను మాత్రమే పేర్కొని నైతిక పోలీసు బృందాల సంభావ్య దాడులపై భయాందోళనలను వ్యక్తం చేయకుండా ఎలా ఉంటారు?భారత ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యల వైనాన్ని ఆ సమాధానాలు విశదం చేస్తున్నాయి.. ఈ సమస్యలు శతాబ్దాల నుంచి కాకపోయినా దశాబ్దాల నుంచి ఉన్నాయనడం ఎంతమాత్రం సమర్థనీయం కాదు. అటువంటి నిర్దయతకు ఇదీ నా స్పందన: 'ఇంతకు ముందున్న సమస్యలు ఇక ముందూ కొనసాగుతూ తీవ్రమయితే స్వాతంత్ర్యం, స్వపరిపాలన కోసం మూడుతరాల వారు ఎందుకు పోరాడినట్టు?'ప్రజల యెక్క, ప్రజల చేత, ప్రజల కొరకు ఉన్న ప్రభుత్వమే ఆదర్శ, ఆవశ్యక ప్రభుత్వమనే విషయం గత 250 సంవత్సరాలుగా ప్రపంచవ్యాప్తంగా ఆమోదనీయమవుతోంది. ఒక దేశం అభివృద్ధి శిఖరాలు అధిరోహించాలన్నా, సంపద్వంతం కావాలన్నా, మానవ హక్కులను సంపూర్ణంగా పొందాలన్నా, మత స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలన్నా, సాంస్కృతిక పురోగతి సాధించుకోవాలన్నా, సమానత్వం, సౌభ్రాతృత్వంతో విలసిల్లాలన్నా దేశానికి తప్పనిసరిగా, పైన ప్రస్తావించిన తరహా ప్రభుత్వం ఉండి తీరాలన్నదే ప్రతీ ఒక్కరి సునిశ్చిత విశ్వాసంగా ఉన్నది. ఈ లక్ష్యాల సాధన అనేది ఒకే ఒక్క జాతి ప్రజలకు మాత్రమే పరిమితమైన జపాన్ నుంచి అనేక జాతుల సమ్మేళనమైన అమెరికా, భారత్ దాకా ప్రతీ సమాజానికి ఒక బృహత్తర సవాల్‌గా ఉన్నది. సమైక్య ప్రజల యెక్క, నిస్వార్థపరులచేత, సమస్త ప్రజల కొరకు పాలనా కృషి చేసే ప్రభుత్వాన్ని కలిగివుండడమనే ఒకే ఒక్క మార్గంలో మాత్రమే ఆ సవాల్‌ను సమర్థంగా ఎదుర్కోగలమని నేను భావిస్తున్నాను. బ్రిటిష్ పార్లమెంటరీ నమూనాను భారత్ అనుసరిస్తోంది. బహుళ మతాలు, భాషలు, సంస్కృతులతో అపార వైవిధ్యంతో అలరారుతున్న భారత్ లాంటి దేశం ప్రపంచంలో మరొకటి లేదు. ఈ దేశంలోని వివిధ జాతుల, మతాల, కులాల, భాషల, ప్రజలకు సముచిత ప్రాతినిధ్యమిచ్చేందుకు పార్లమెంటరీ వ్యవస్థ కంటే మేలైన ప్రభుత్వ విధానం లేదు. బ్రిటిష్ నమూనానే భారత్‌కు ఇప్పటికీ ఉత్తమ మార్గమని నేను విశ్వసిస్తున్నాను. ప్రస్తుత పాలకులు– బీజేపీ, దాని మిత్రపక్షాలు, ప్రచ్ఛన్న మద్దతుదారులు– పూర్తిగా విరుద్ధ నమూనాను ప్రతిపాదిస్తున్నారు. భారతీయులు అందరూ ఒకే జాతి ప్రజలుబీ వారి మధ్య ఉన్న వ్యత్యాసాలు అన్నిటినీ ఆ ఏకత్వంలో కలిపివేసేయాలి. ఈ ఏకత్వ వాదనకు చరిత్రగానీ, గత 75 ఏళ్ల అనుభవాలు గానీ దృష్టాంతాలుగా లేవన్న వాదనను వారు కొట్టివేస్తున్నారు. ఈ ఏకత్వ సిద్ధాంతాన్ని భాష, ఆహారం, వస్త్రధారణ, సాంఘిక ప్రవర్తనారీతులకు, చివరకు వ్యక్తిగత (మత) చట్టాలకు, ఆచారాలకు కూడా విస్తరించారు.భాష విషయాన్నే తీసుకోండి. బీజేపీ శ్రేణుల తొలి, మలి, తుది ప్రాధాన్యాలు హిందీయే సుమా! ఈ దేశంలో హిందీకంటే బాగా పురాతనమైన, సమగ్ర వ్యాకరణం, సమున్నత సాహిత్యమున్న భాషలు అనేకమున్నాయన్న వాస్తవాన్ని బీజేపీవారు విస్మరిస్తున్నారు. అలాగే వస్త్రధారణ విషయంలో అధిక సంఖ్యాక వర్గాల వారి నిర్దేశాలనే పాఠశాల బాలలు, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పాటించితీరాలి. హాస్టళ్లలో మాంసాహారం నిషిద్ధం. కులాంతర, మతాంతర వివాహాలను అనుమతిస్తున్న చట్టాలను మెజారిటీవాద ఆజ్ఞలు త్రోసిపుచ్చుతున్నాయి. యువతీ యువకుల సాంఘిక ప్రవర్తనను క్రమబద్ధీకరించేందుకు నైతిక పోలీసు బృందాలకు ఉచిత లైసెన్స్ ఉన్నది! ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) మైనారిటీ మతస్తుల, ఆదివాసీల ఆచారాల, వ్యక్తిగత చట్టాలను రద్దు చేస్తుంది.గ్రామీణ ఉపాధి హామీ శ్రామికులకు చెల్లింపులు ఆధార్ ఆధారిత చెల్లింపుల పద్ధతిలోనే జరిపితీరాలన్న ఆదేశాల వెనుక కూడా ఆ ఏకత్వ సాధనా ఆరాటమే ఉన్నదని చెప్పక తప్పదు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఆగస్టు 28, 2023 నాటికి తమ పేర్లు నమోదు చేయించుకున్న శ్రామికుల మొత్తం సంఖ్య 14.34 కోట్ల మంది కాగా వారిలో ఆ పథకం కింద వేతనాలు తీసుకోవడానికి అర్హులైనవారు 11.72 కోట్ల మంది అని అధికారిక సమాచారం. అంటే అర్హులైన 20 శాతం మంది ఆ పథకం కింద లబ్ధిని పొందలేకపోతున్నారు. వారు పేదలలో నిరుపేదలు అన్న వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. తమ గ్రామంలో ఎటువంటి ఉపాధి పొందలేక పోతున్న అభాగ్యులు వారు. అలాగే ఈ ఏకత్వం ఆరాటం కారణంగా ఒకే దేశం, ఒకే రేషన్‌కార్డు (ఓఎన్‌ఓఆర్‌సి) పథకం కింద ఎంతో మంది ఆహార లబ్ధి పొందలేకపోతున్నారు దేశంలో 45 కోట్ల మంది అంతర్గత వలసకారులు ఉన్నారు. వీరిలో 5.4 కోట్ల మంది అంతర్–రాష్ట్ర వలసకారులు. ఓఎన్‌ఓఆర్‌సి కింద, ఆధార్‌తో ముడివడి ఉన్న రేషన్ కార్డుతో దేశ వ్యాప్తంగా ఎక్కడైనా చౌక ధరల దుకాణం నుంచి ఆహార పదార్థాలను కొనుగోలు చేసుకోవచ్చు. 2019–23 సంవత్సరాల మధ్య ఏటా సగటున 14 లక్షల అంతర్–రాష్ట్ర లావాదేవీలు మాత్రమే జరిగినట్టు అధికారిక సమాచారమే వెల్లడించింది. మరి ఐదు కోట్ల మంది పేద అంతర్ –రాష్ట్ర వలసకారులకు ఈ పథకం కింద ఆహార లబ్ధి ఎందుకు సమకూరడం లేదు? ఓఎన్‌ఓఆర్‌సి పథకాన్ని అమలు పరచాల్సిన బాధ్యత ఏ 'రాష్ట్రానికీ' లేదు!ఈ ఏకత్వం ప్రాజెక్టు కింద మనం ఒక కీలక దశకు చేరుకున్నాం. అదే ఒకే దేశం, ఒకే ఎన్నిక ప్రతిపాదన. ఇది అమలు కావాలంటే రాజ్యాంగానికి కనీసం ఐదు సవరణలు చేయవలసి ఉంటుందని భారత న్యాయసంఘం (లా కమిషన్) ఇతర బాధ్యతాయుత కమిటీలు ఇప్పటికే స్పష్టం చేశాయి. రాజ్యాంగ సవరణలతో పాటు పలు రాజకీయ, పాలనాపరమైన అభ్యంతరాలను కూడా అధిగమించవలసి ఉన్నది. అయినప్పటికీ ఆ ప్రతిపాదన అమలును వేగవంతం చేసేందుకై మోదీ ప్రభుత్వం ఒక కీలుబొమ్మ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ ప్రతిపాదన అసలు లక్ష్యం ఒకే ఎన్నిక కానేకాదు. ఒకే ధ్రువం (బీజేపీ) చుట్టూ దేశ రాజకీయ వ్యవస్థను పూర్తిగా పునర్నిర్మించడమే. పార్లమెంటు, శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా లోక్‌సభలో మూడింట రెండువంతుల మెజారిటీని, సాధ్యమైనంతగా ఎక్కువ రాష్ట్రాలను గెలుచుకోవాలని బీజేపీ ఆరాటపడుతోంది. బీజేపీ లక్ష్యం నెరవేరితే మన రాజ్యాంగ వ్యవస్థలో మౌలిక మార్పులకు దారి సుగమమై హిందూ రాష్ట్ర ఏర్పాటుకు ఉన్న అవరోధాలు అన్నీ తొలగిపోతాయి. ఏమైనా ఒకే ఎన్నిక అనేది ఒక సాహసోపేత జూదం. విజేత మోదీనా లేక ప్రజలా? ఒకే దేశం, ఒకే ఎన్నిక ప్రతిపాదన అసలు లక్ష్యం ఒకే ఎన్నిక కానే కాదు. ఒకే ధ్రువం (బీజేపీ) చుట్టూ దేశ రాజకీయ వ్యవస్థను పూర్తిగా పునర్నిర్మించడమే. అధికార పార్టీ లక్ష్యం నెరవేరితే మన రాజ్యాంగ వ్యవస్థలో మౌలిక మార్పులకు దారి సుగమమై హిందూ రాష్ట్ర ఏర్పాటుకు ఉన్న అవరోధాలు అన్నీ తొలగిపోతాయి.

# ఈ 'ఏక ఎన్నిక' ఎవరికోసం?

పాతఆలోచనలు కొత్త ప్రభాతాలుగా పరిణమిస్తాయా? ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఘటనాఘటన సమర్థుడు. సార్వత్రిక ఎన్నికలు ఆసన్నమవుతున్న తరుణంలో ప్రతిపక్షాలు సంఘటితమవడం, భద్ర భవిష్యత్తుకు కొత్తదారిని అన్వేషించేలా ఆయనను పురిగొల్పింది. ఫలితమే 'ఒకే దేశం, ఒకేసారి ఎన్నికల నిర్వహణ' ప్రతిపాదన. వెంటాడుతోన్న అదానీ వివాదంలో కొత్త వాస్తవాలు బహిర్గతమైన రోజున, న్యూఢిల్లీలో జీ20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొనే ఆలోచనను చైనా అధ్యక్షుడు జిన్‌సింగ్ విరమించుకున్న వేళ, ప్రతిపక్ష 'ఇండియా' కూటమి ముంబైలో సమావేశమవుతున్న సందర్భాన పార్లమెంటు ప్రత్యేక సమావేశాలను ప్రకటించడమూ, వెన్వెంటనే సకల చట్ట సభలకు ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ అంశాన్ని పరిశీలించేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించడమూ వార్తా జగత్తులో సర్వమూ తానేగా ఉండడంలో నరేంద్ర మోదీ అసాధారణ నేర్పును సూచించడంలేదూ? అవును, ఆయన ఘటనాఘటన సమర్థుడు.పార్లమెంటు, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడమనేది నిజానికి ఒక పాత ఆలోచన. భారతీయ జనతా పార్టీ సరిగ్గా ఐదేళ్ల క్రితం 'జాతీయ ప్రయోజనాలను' దృష్టిలో ఉంచుకుని 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' ప్రతిపాదనను పరిశీలించాలని ఇప్పుడు హోంమంత్రిగా ఉన్న నాటి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా 2018 ఆగస్టులో భారత న్యాయసంఘం (లా కమిషన్)కు లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేశారు. ఒకేసారి ఎన్నికలను రెండు దశలలో నిర్వహించాలని 2015లో పార్లమెంటరీ స్థాయీ సంఘం ఒకటి సిఫారసు చేసింది. ఏక కాలంలో ఎన్నికల నిర్వహణ ప్రతిపాదనను 2018లో నీతీఆయోగ్ చర్చా పత్రం ఒకటి సంపూర్ణంగా సమర్థించింది. అయితే బీజేపీ యేతర పార్టీలు సమర్థించకపోవడంతో ఆ ప్రతిపాదన ఒక ఆలోచనగానే మిగిలిపోయింది. 2018లో కంటే 2023లో భిన్న పరిస్థితులు ఉన్నాయా? పాత ఎజెండాను సరికొత్తగా ప్రతిపాదించడం మాత్రమేనా ప్రధాని సంకల్పించిన జమిలి ఎన్నికల నిర్వహణ?సకల చట్ట సభలకు ఏక కాలంలో ఎన్నికల నిర్వహణ ఆలోచనను మోదీ సర్కార్ తలకెత్తుకోవడం వెనుక నాలుగు కారణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. సదా పతాక శీర్షికలలో ఉంటూ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవాలన్న మోదీ ఆరాటం ఆ కారణాలలో మొట్టమొదటిది. దేశంలో ఎప్పుడూ ఏదో ఒక రాష్ట్రంలో లేదా వివిధ రాష్ట్రాలలో ఎన్నికలు నిర్వహించవలసి రావడంలో ఉన్న అమిత వ్యయ భారం, పాలనకు అవరోధాలు అన్నీ ఇన్నీ కావన్న విషయమై సమాజాన్ని ప్రభావితం చేయగల మధ్యతరగతి ప్రజలలో ఒక నిర్మాణాత్మక బహిరంగ చర్చను ప్రేరేపించడం రెండో కారణం. ప్రధాని మోదీ ఇప్పటికే 'ఉచితాల' సంస్కృతిపై ఇటువంటి బహిరంగ చర్చను ప్రోత్సహిస్తున్నారు. ఎన్నికలలో స్వప్రయోజనాలకోసం పార్టీలు, అభ్యర్థులు పోటా పోటీగా ఓటర్లకు 'ఉచితాల'పై అభయమివ్వడం ఆర్థిక క్రమశిక్షణకు పూర్తిగా విరుద్ధమని ప్రధానమంత్రి హెచ్చరించారు. ప్రతిపక్షాల ప్రభుత్వాలు బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ ఆర్థిక క్రమశిక్షణకు తిలోదకాలు





వదులుతున్నాయని ప్రధాని మోదీ ఒక పక్క విమర్శి?స్తుండగా మరో పక్క ఆయన పార్టీ ఆధ్వర్యంలోని ప్రభుత్వాలే విచక్షణారహితంగా ఓటర్లను నానా ప్రలోభాలకు గురి చేస్తున్నాయి. గత కొద్ది నెలలుగా మధ్యప్రదేశ్ ప్రభుత్వం రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ఖజానాను ఖాళీ చేస్తుండడమే అందుకొక ఉదాహరణగా చెప్పితీరాలి.సమర్థ పాలననందించగల నాయకుడు నరేంద్ర మోదీ ఒక్కరే అన్న అంశానికి ఎనలేని ప్రాధాన్యమివ్వడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలన్న బీజేపీ ఆరాటం మరొక కారణం. ఒక దశాబ్ద కాలంగా జాతీయ అధికార పార్టీ ప్రతీ ఎన్నికను ఒక నాయకత్వ పోటీగా ప్రజల ముందుకు తీసుకెళుతోంది. 'మోదీకి దీటైన ప్రత్యర్థి ఎవరు?' అని ప్రశ్నిస్తూ ఓటర్ల నిర్ణయాన్ని ప్రభావితం చేస్తోంది. సార్వత్రిక ఎన్నికలైనా, శాసనసభ ఎన్నికలైనా, చివరకు స్థానిక మునిసిపల్ ఎన్నికలైనా ప్రధానమంత్రి పేరిట ఓట్లను అడగడం బీజేపీకి పరిపాటి అయిపోయింది. మోదీ ప్రజాకర్షణ శక్తిని ఒక రాజకీయ 'బ్రహ్మాస్త్రం'గా బీజేపీ ఉపయోగించుకొంటోంది. అయితే మోదీ ఆకర్షణ శక్తికి పరిమితులు ఉన్నాయని ఇటీవలి శాసనసభ ఎన్నికల ?ఫలితాలు స్పష్టం చేశాయి. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లలో బీజేపీ ప్రభుత్వాలు అపజయం పాలయ్యాయి. 'డబుల్ ఇంజిన్' కథనాలను ఓటర్లు విశ్వసించలేదు. కమలానికి ఓటు వేయడం తన నాయకత్వంలో విశ్వాసాన్ని పునరుద్ఘాటించడమేనని ఆ రెండు రాష్ట్రాలలోనూ ప్రధాని మోదీ మరీ మరీ ప్రచారం చేశారు ఆయన మాటలకు మన్నన లభించలేదు. బీజేపీని తిరస్కరించడమేకాదు, కాంగ్రెస్ పార్టీకే ఆ రెండు రాష్ట్రాల ఓటర్లు పట్టం కట్టారు. ఈ అపజయాలు మోదీ పార్టీకి పెనుఘాతాలే అనడంలో సందేహం లేదు.నిజానికి 2019 సార్వత్రిక ఎన్నికలలో మోదీ నాయకత్వానికి మద్దతుగా బీజేపీకి ఓటు వేసిన ఓటర్లు, ఆ తరువాత వివిధ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఆ జాతీయ పక్షానికి వ్యతిరేకంగా ఓటు వేయడం జరుగుతోంది. బీజేపీ పాలిత రాష్ట్రాలలో ప్రభుత్వ వ్యతిరేకత, ఇతర స్థానిక అంశాలు ఆ పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నాయి. ఈ వాస్తవం దృష్ట్యానే పార్లమెంటు, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలన్న నిర్ణయానికి మోదీ సర్కార్ వచ్చి ఉంటుందనడంలో సందేహం లేదు. గతంలో మాదిరిగా సార్వత్రిక, శాసనసభ ఎన్నికలను యథాప్రకారం నిర్వహిస్తే మోదీ ప్రజాకర్షణ అంశాన్ని తమకు అనుకూలంగా ఉపయోగించుకోలేమని బీజేపీ భావిస్తోంది. 1999–2014 సంవత్సరాల మధ్య వివిధ ఎన్నికల గణాంకాలను నిశితంగా పరిశీలిస్తే ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించినప్పుడు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీని 77 శాతం నియోజకవర్గాలలో ఎన్నుకున్నారు. ఆరు నెలల వ్యవధితో ఎన్నికలు నిర్వహించినప్పుడు కేవలం 61 శాతం నియోజకవర్గాలలో ఒకే పార్టీని ఎన్నుకోవడం జరిగింది.దేశ పాలనా వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వ ప్రాబల్యాన్ని మరింతగా పెంపొందించాలన్న ఆకాంక్ష ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ ప్రతిపాదనకు నాలుగో కారణంగా చెప్పవచ్చు. ఇది చాలా మందిని అమితంగా కలవరపరుస్తోంది. అసలు రాజ్యాంగ మౌలిక స్వభావాన్ని మార్చే లక్ష్యమేదో ఈ ప్రతిపాదన వెనుక ఉందనే భయాందోళనలు బాగా వ్యక్తమవుతున్నాయి. కేంద్రం, రాష్ట్రాల మధ్య రాజ్యాంగ బద్ధమైన సంబంధాల కార్యచట్రాన్ని మార్చివేసేందుకు మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తూ వస్తున్నాయి. ప్రధానమంత్రి కాక ముందు సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన నరేంద్ర మోదీ 'సహకార సమాఖ్య వాదం' గురించి పదేపదే మాట్లాడుతుంటారు. అయితే ఆయన అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనేది ఒక వాస్తవం. నోట్ల రద్దు, కొత్త సాగు చట్టాల, వస్తు సేవల పన్ను నష్ట పరిహారాల వివాదాలు, జాతీయ విద్యా విధానం, కొవిడ్ లాక్‌డౌన్, జాతీయ భాషగా హిందీకి ప్రాధాన్యమివ్వడం ఇత్యాది అంశాలలో ఏకాభిప్రాయాన్ని సాధించడానికి బదులుగా తన నిర్ణయాన్ని రాష్ట్రాలు ఆమోదించేలా చేసేందుకే మోదీ సర్కార్ ప్రయత్నించింది. కేంద్ర ప్రభుత్వ ప్రాబల్యాన్ని పెంపొందించడానికి ఏకపక్షంగా ప్రయత్నించడం నిజమైన సంస్కరణలకు పెద్ద అవరోధమవుతోంది. కొత్త సాగుచట్టాలను అంతిమంగా ఉపసంహరించుకోవల్సిరావడమే అందుకొక నిదర్శనం. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే ఇప్పుడు దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాలలో బీజేపీయేతర, ఎన్డీఏ యేతర ప్రభుత్వాలు ఉన్నాయి. మన పరిపాలనా పద్ధతుల్లో వైవిధ్యాన్ని అవి ప్రతిబింబిస్తున్నాయి. అయితే ఒకే దేశం, ఒకే నాయకుడు అన్న నిరంతర ఘోష ఆ అద్వితీయ వాస్తవాన్ని అస్పష్టం చేస్తోంది. అర్థరహితంగా కూడా చేస్తుందేమో? ఈ రాష్ట్ర ప్రభుత్వాలలో అనేకం ప్రాంతీయ పార్టీల ఆధిపత్యంలో ఉన్నాయి. మరి వాటికి, జాతీయ పార్టీలకు ఉన్నట్టుగా తరచు ఎన్నికల బెడదను ఎదుర్కోవాల్సిన అగత్యం లేదు. కనుకనే 'ఒకే దేశం, ఒకేసారి ఎన్నికలు' అన్న మోదీ సర్కార్ సంకల్పాన్ని పలు ప్రతిపక్షాలు సహజంగానే సందేహిస్తున్నాయి. భీతి చెందుతున్నాయి. ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి.విపక్షాలు ఎందుకు భయపడుతున్నాయి? శాసనసభలను రద్దుచేసి, తదుపరి రాజకీయ కార్యాచరణ కాల క్రమాన్ని తమకు అనుకూలంగా ఉండేలా చేసుకోవడమనేది రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగబద్ధంగా లభించిన హక్కు. ఏకకాలంలో ఎన్నికల నిర్వహణ ప్రతిపాదన అమలులోకి వస్తే, ఆ హక్కు ఒక్కసారిగా హరించుకుపోతుందని ప్రతిపక్షాలు, అవి నడుపుతున్న ప్రభుత్వాలు కలతచెందున్నాయి. ఇక ఒకేసారి ఎన్నికల నిర్వహణకు అవసరమైన శాసన నిర్మాణ ప్రక్రియను తమను సంప్రదించకుండానే ప్రారంభించి, ముగిస్తారనే శంక విపక్షాలను ఆగ్రహానికి గురి చేస్తోంది. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక'ను సుస్థిర పాలనను సుసాధ్యం చేసే చిట్కాగా చెబుతున్నారు. ఇదొక అసంగతమైన వాదన. ఎందుకని? బీజేపీ ఇటీవలి సంవత్సరాలలో పార్టీలను చీల్చడం లేదా ఫిరాయింపులను ప్రోత్సహించడం ద్వారా ప్రతిపక్షాల ప్రభుత్వాలను పడగొట్టింది. ప్రతి ఐదేళ్లకూ పార్లమెంటు, శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ అన్న అవాస్తవిక ఆలోచన నిక్కమైన ప్రజాస్వామిక వ్యవస్థ, విలువలను పెంపొందించలేదు. రాష్ట్ర ప్రభుత్వాల అధికార పరిధులను, రాజ్యాంగ సంస్థల స్వతంత్ర ప్రతిపత్తిని మరింతగా గౌరవిస్తూ, ఎన్నికల సందర్భంలోనూ, ఎన్నికల అనంతరమూ సమాన అవకాశాలను కల్పించేందుకు రాజకీయ పార్టీలు ప్రయత్నించినప్పుడే అసలైన ప్రజాతంత్రం వర్ధిల్లుతుంది. ధన బలాన్ని దుర్వినియోగపరచడం, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని నిర్నిరోధంగా ఆచరణలోకి తీసుకువచ్చే సంకల్పం లోపించడం వల్ల ఎన్నికల ప్రక్రియ బలహీనపడడం లేదూ? నిజానికి దేశ పాలనా విధానాల నిర్ణేతలు ఈ అవసవ్య పరిణామాలపైనే జరూరుగా చర్చించవలసిన అవసరం ఉన్నది.

# రెక్కల గుర్రం...

కొన్నాళ్లే ఉంటాయి
ఈ క్షణాలు
మిడిసిపడుతూ ఎగిరి పడుతూ
విర్రవీగుతూ
ఈ అధికార కిరీటాలు ధగధగలాడుతూ
ఈ అహంకార భుజకీర్తులు వెలిగిపోతూ
ఏ చరిత్ర పుటలు ఏ కీర్తి చంద్రికలు
ఎంతవరకు తలదన్ని నడుస్తాయి
కాలాన్ని వీపున గట్టుకున్న సద్ది మూటలా
సాగే కొద్ది భారమైపోయి
ఒక్కో గడియ కరిగి
ఒక్కో మెతుకు రాలి
కాళ్ళు విరిగిన పడవ
చూపు తెగిన చుక్కాని
తీరం తెలియదు
ఏ దిక్కు తానున్నట్టు ప్రకటించదు
మధ్యమధ్య రాకాసి అలలు
అలలు సంహరించే ఆయుధం లేదు
చేతిలో

దగ్ధమవుతున్న అడవుల్లా
దుఃఖపు పెనుమంటలు
ఆవరించిన శ్మశానాల్లా
దొర్లి దొర్లి ఏడుస్తున్నాయి కాంక్షలు
ఒకటి దూరమై మరొకటి దగ్గర అయినట్టు
ఒక్కోసారి అన్ని దూరంగా
జరిగిపోయినట్టు
ప్రపంచమంతా గుప్పెడు మట్టిగా మారి
ఊపిరి సొరంగాలను కప్పేసినట్టు
రాత్రులు గుడ్డి గుర్రాలుగా
పరిగెడుతున్నాయి
నిశ్శబ్ద స్వప్నాలు
మహా విస్ఫోటనాలుగా వినిపిస్తున్నాయి
నిషిద్ధ వచనాలు సజీవ వాక్యాలుగా
నిలిచిపోతున్నాయి
పయనమై సాగే పక్షుల గుంపులా
ముసురు కప్పుతున్న మబ్బుల్లా జీవితం
చీకటి పడుతుంది
అది శూన్యంలా ఉంటుంది



ఇక
ఎప్పటిలాగే తెల్లరుతుందా రేపు ఉదయం
వీధిలో కుక్క విశ్వాసంగానే తోక
ఆడిస్తుందా
పిడస ముద్ద పెట్టినందుకు

కాలం విశ్వాస ఘాతకిగానే మిగులుతుందా
మరణం మరింత దగ్గరవుతున్నట్టు
కొత్తగాలి వీస్తుంది సమాధుల మీదుగా...

**– లోసారి సుధాకర్**

## ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఇండస్ట్రియల్ జోన్ నుంచి రెసిడెన్షియల్ జోన్ గా ప్రభుత్వ ఉత్తర్వులు



మేడిపల్లి, సెప్టెంబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాప్రా, ఏఎస్ రావు నగర్, చర్లపల్లి, మీర్పేట్ హెచ్ బీ కాలనీ, మల్లాపూర్, చిలుకా నగర్, రామంతపూర్, ఉప్పల్,డివిజన్లలో పలు కాలనీలను ఇండస్ట్రియల్ జోన్ నుంచి రెసిడెన్షియల్ జోన్ గా మారుస్తూ శుక్రవారం ప్రభుత్వం జీ.ఓ. విడుదల చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి , మున్సిపల్ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావుకి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బేతీ సుభాష్ రెడ్డి. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ తాను అనేకమార్లు సీఎం కేసీఆర్ కు, మున్సిపల్ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు కేటీఆర్ కు,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్ దృష్టికి ప్రజా సమస్య అయినటువంటి ఇండస్ట్రియల్ జోన్ నుండి రెసిడెన్షియల్ జోన్ గా మార్చాలని కోరానని అది ఈనాటికి నెరవేరిందని, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సమస్యను పరిష్కరించారాని ,ఈ జోన్ ల సమస్య వల్ల ఆయా కాలనీల నివాసం వుండే ప్రజలకు ఈన్నేళ్ళుగా ఇంటి అనుమతులు, బ్యాంకు రుణాలు రాక అనేక సాంకేతికమైన సమస్యలను ఎదుర్కొన్నారని తెలిపారు ఈ జీ.ఓ. వలన ఈ కాలనీ వాసుల సమస్యలకు పరిష్కారం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు ఎమ్మెల్యే కు ఎల్లవేళలా రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.

## శంకరపట్నంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన



శంకరపట్నం సెప్టెంబర్ 09 ప్రజాపాలన రిపోర్టర్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా శంకరపట్నం మండలం కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షుడు సయ్యద్ ఆరిఫ్ ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆరిఫ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి విజన్ గల నాయకుడు చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికమని, చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో గోపి వీరమల్లు, సాబీర్, సమ్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌కు శివాజీ వాడిన ఆయుధం




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9, :ఛత్రపతి శివాజీ మహారాజ్ 1659లో వినియోగించిన ఆయుధం “వాఘ్ నఖ్”ని యూకే నుంచి ఇండియాకి రానుంది. పులిగోళ్లను పోలి ఉండే ఈ ఆయుధాన్ని 1659లో అఫ్జల్ ఖాన్‌ని చంపేందుకు వాడారు శివాజీ. ప్రస్తుతం ఇది లండన్‌లోని విక్టోరియా అండ్ ఆల్బర్ట్ మ్యూజియంలో ఉంది. త్వరలోనే యూకే భారత్‌కి ఈ ఆయుధాన్ని తిరిగి ఇవ్వనుంది. ఉ20 సదస్సు కోసం యూకే ప్రధాని రిషి సునాక్ భారత్‌కి వచ్చిన క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం ఆసక్తికర ట్వీట్ చేసింది. త్వరలోనే ఈ ఆయుధం భారత్‌కి రానుందని వెల్లడించింది. శివాజీ ప్రత్యేకంగా తయారు చేయించుకున్న ఈ ఆయుధాన్ని ఆయన వారసులు ఈస్ట్ ఇండియా కంపెనీ ఆఫీసర్ జేమ్స్ గ్రాంట్ డఫ్‌కి ఇచ్చారు. ఇండియాలో సర్వీస్ ముగిసిన తరవాత జేమ్స్ గ్రాంట్ తనతో పాటు ఆ ఆయుధాన్ని బ్రిటన్‌కి తీసుకెళ్లారు. ఆ తరవాత డఫ్ వారసులు దాన్ని మ్యూజియంకి అందించారు. అప్పటి నుంచి అక్కడే భద్రపరిచారు. ఈ ఆయుధం వెనక్కి తీసుకొచ్చేందుకు మహారాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి సుధీర్ ముంగంతివార్ గట్టి ప్రయత్నమే చేశారు. త్వరలోనే ఆయన విక్టోరియా మ్యూజియంలో అంగీకార ఒప్పందం కుదుర్చుకోనున్నారు. దానిపై సంతకం చేయనున్నారు. సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 4వ తేదీల మధ్యలో సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కల్చర్ అండ్ డైరెక్టర్ ప్రతినిధులు, ఆర్కియాలజీ, మ్యూజియం డిపార్ట్‌మెంట్ ప్రతినిధులు విక్టోరియా అండ్ ఆల్బర్ట్ మ్యూజియంని సందర్శించనున్నారు. ఈ ఆరు రోజుల పర్యటనకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే రూ. 50 లక్షల నిధులు కేటాయించారు. “ఛత్రపతి శివాజీ ఆయుధమైన వఘ్ నఖ్ అమూల్యమైంది. మహారాష్ట్ర ప్రజలకు ఈ ఆయుధానికి ఎంతో అనుబంధం ఉంది. ఇది తిరిగి భారత్‌కి వస్తుండడం చాలా సంతోషం. ఈ ఆయుధాన్ని సంరక్షించాల్సిన బాధ్యత ఉంది. అందుకే...రూ. 50 లక్షల నిధులు కేటాయించాం. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిందే ఇందుకు ఆమోదం తెలిపారు”ఈ వాఘ్ నఖ్‌తోనే.. బిజాపూర్ సల్తనేట్ జనరల్ అఫ్జల్ ఖాన్‌ను హతమార్చారు శివాజీ. చర్మ, కండరాలను చీల్చుకునే విధంగా ఈ ఆయుధాన్ని రూపొందించారు. సైజు, ఆకారంలో చిన్నగా ఉన్నా.. ప్రత్యర్థులకు బలమైన గాయాలు చేయగలిగే సత్తా ఈ వాఘ్ నఖ్‌కు ఉంటుంది. “ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకానికి 350ఏళ్లు పూర్తవుతోంది. ఈ ఘట్టాన్ని వేడుకగా చేసుకుంటున్నాము. అందుకే.. వాఘ్ నఖ్‌ను తిరిగి ఇండియాకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాము. శివ భక్తులందరూ ఈ ఆయుధాన్ని చూడాలి. ప్రధాని మోదీ- అమిత్ షాలు చేస్తున్న గొప్ప పనికి ఇది ఒక చిహ్నంగా నిలిచిపోతుంది. బ్రిటన్‌తో అక్టోబర్ 3న ఒక ఎంవోయూపై సంతకం చేస్తాము. వాఘ్ నఖ్‌ను ఇండియాకు తీసుకొస్తాము. ఈ వాఘ్‌నఖ్.. ఈ తరం వారికి స్ఫూర్తిదాయకంగా మారుతుంది,” అని మహారాష్ట్ర సాంస్కృతికశాఖ సహాయ మంత్రి సుధీర్ ముంగంతివార్ వెల్లడించారు. ఇండియాకి తీసుకొచ్చిన తర్వాత.. ఈ వాఘ్ నఖ్‌ను దక్షిణ ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ వాస్తు సంగ్రహాలయలో ప్రదర్శను ఉంచనున్నట్టు తెలుస్తోంది.అయితే వాఘ్ నఖ్ ఆయుధంపై విక్టోరియా అండ్ ఆల్బర్ట్ మ్యూజియం వాదన మరో విధంగా ఉంది. ఈ ఆయుధం.. ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారి జేమ్స్ గ్రాంట్ డఫ్‌కు చెందిందని చెబుతోంది. మరాఠా పేషాకు చెందిన ప్రధాని నుంచి ఆయన దీనిని గిఫ్ట్‌గా పొందారని అంటోంది. కానీ ఆ ఆయుధంపై ఉన్న బ్లేడ్స్ మీద.. ‘మొఘల్ జనరల్‌ను హతమార్చిన శివాజీ వాఘ్ నఖ్’ అని రాసి ఉంది. అఫ్జల్ ఖాన్ హత్య.. మరాఠా చరిత్రలోనే అతి కీలకమైన ఘట్టం. భారీ మొత్తంలో సైన్యం ఉన్నప్పటికీ.. మరాఠా యోధులు రచించి మాస్టర్ ప్లాన్స్ ముందు ఖాన్ బృందం నిలబడలేకపోయింది. మరీ ముఖ్యంగా.. అఫ్జల్ ఖాన్‌ను ఇదే వాఘ్ నఖ్‌తో ఛత్రపతి శివాజీ హతమార్చారు. ఇదొక ఐరన్ వెపన్.

## జీ 20 సదస్సులో కరీంనగర్ కళాకారులు

కరీంనగర్, సెప్టెంబర్ 9, :దేశాధినేతలు ఒక చోట సమావేశమయ్యే ఢిల్లీ జి -20 సమ్మిట్ లో తెలంగాణలోని కరీంనగర్‌కు చెందిన కళాకారులకు అరుదైన గౌరవం దక్కింది. ఈ సదస్సులో 20 దేశాలకు చెందిన ప్రతినిధుల చొక్కాలకు బ్యాడ్జీలను కరీంనగర్ కు చెందిన కళాకారులే తయారు చేశారు. ఈ వర్క్‌ను ఫిలిగ్రీ వర్క్ అని పిలుస్తారు. కోణార్క్ సూర్యదేవాలయాన్ని పోలి ఉండేలా రథ చక్రం తరహాలో ఈ బ్యాడ్జీలను తయారు చేశారు. జి - 20 సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి రెండు వందల బ్యాడ్జీలను ఆర్డర్ ఇచ్చి చేయించింది. జి - 20 సమ్మిట్‌లో స్టాల్ ఎగ్జిబిషన్ నిర్వహించడానికి తెలంగాణకు చెందిన కళాకారులకు కూడా అనుమతి దక్కింది. సిల్వర్ ఫిలిగ్రీ ఆఫ్ కరీంనగర్ హ్యాండీ క్రాఫ్ట్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ అశోక్ ఆధ్వర్యంలో ఈ స్టాల్ నిర్వహిస్తారు. జి - 20లో మొత్తానికి కరీంనగర్ కళాకారులకు చెందిన స్టాల్ కొనసాగనుంది.కరీంనగర్ ఫిలిగ్రీ వర్క్ కు ఇంతటి అరుదైన గౌరవం దక్కడం ఇదే మొదటి సారి కాదు. గతంలో అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఉన్న సమయంలో ఆయన కుమార్తె ఇవాంకా ట్రంప్ హైదరాబాద్ పర్యటనకు వచ్చినప్పుడు కూడా వీరికి గుర్తింపు లభించింది. అంతేకాక, దివంగత రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా కరీంనగర్ ఫిలిగ్రీ కళాకారులు కొంత మందికి నేషనల్ అవార్డ్ కూడా దక్కింది.జీ20 సదస్సుకు వచ్చే అతిథులకు అదిరిపోయే ఆతిథ్యం ఇవ్వబోతున్నట్లు ప్రత్యేక కార్యదర్శి ముక్తేశ్ పరదేశి తెలిపారు. స్థానిక వంటకాలతో పసందుగా విందు ఇవ్వబోతున్నట్లు ప్రకటించారు. సదస్సుకు హాజరయ్యే ప్రతినిధులకు చిరు ధాన్యాలతో కూడిన భారతీయ వంటకాల రుచి చూపిస్తామని చెప్పారు. అలాగే చిరు ధాన్యాల పౌడర్ తో ఫ్రూట్ సలాడ్లు, బెల్లం రాగి ఖీర్, స్పెషల్ మిల్లెట్ థాలి, మిల్లెట్ పలావ్, మిల్లెట్ ఇండ్లీ వంటి వంటకాలు చేయబోతున్నట్లు వెల్లడించారు.

## పువ్వాడపై ఎమ్మెల్యే ఆగ్రహం



ఖమ్మం, సెప్టెంబర్ 9, : రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌పై వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ నిప్పులు చెరిగారు. తనకు టిక్కెట్ రాని తర్వాత తొలిసారి మంత్రి పువ్వాడపై ఎమ్మెల్యే రాములునాయక్ తనలో ఉన్న గూడుకట్టుకొని ఉన్న అసంతృప్తిని వెళ్లగక్కారు. ‘మీరు రాష్ట్రానికి మంత్రా? లేక వైరాకు ఎమ్మెల్యేనా’ అని సూటిగా ప్రశ్నించారు. గిరిజనుల మధ్య చిచ్చుపెట్టి చలి కాగుతున్నారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొమ్మిదిమంది బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి ఒక్కడివే గెలుద్దామా అనుకుంటున్నావా అని నిలదీశారు. ఎన్నికలు జరిగే వరకు నేనే వైరాకు ఎమ్మెల్యేని అని, ఇక్కడ నీ పెత్తనం ఏంటని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో నీకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. శుక్రవారం వైరాలో నియోజక వర్గంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో అత్యవసరంగా విస్తృతస్థాయి సమావేవాన్ని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలో నిర్వహించారు.రెండోవిడత దళితబంధు లబ్ధిదారుల జాబితాలను మండలస్థాయి స్టీరింగ్ కమిటీల ప్రతిపాదనలతో ఎమ్మెల్యే రాములునాయక్ కలెక్టర్‌కు పంపించారు. అయితే బీఆర్ఎస్ అభ్యర్థి అయిన బాణోతు మదన్‌లాల్ తయారుచేసిన జాబితాను మంత్రి పువ్వాడ ఆమోదించడంతో దాన్ని పరిగణలోకి తీసుకున్నారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో నిర్వహించిన సమావేశంలో మంత్రిపై ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.రాజకీయంగా తనను తొక్కాలని చూస్తే వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని మంత్రి పువ్వాడను హెచ్చరించారు. తన నియోజకవర్గంలో మంత్రి పెత్తనం ఏంటని ప్రశ్నించారు. ఎవరిది వారు కడుకుంటే మంచిదని, ఎదువారిని కడగాలని చూస్తే గుణపాఠం తప్పదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కేసీఆర్ రాజులా, మంత్రి కేటీఆర్ యువరాజులా సుపరిపాలన చేస్తుంటే మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ జిల్లాలో సామంతరాజులా అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేను గౌరవించి ప్రొటోకాల్ పాటించాలని తెలియదా అంటూ నిలదీశారు. మూడుసంవత్సరాలుగా తనను మంత్రి మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. మళ్లీ ఎన్నికలు జరిగే వరకు తానే ఎమ్మెల్యేనని రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలన్ని ఎమ్మెల్యేల ద్వారా అమలుచేస్తుంటే వైరా నియోజకవర్గంలో ఎమ్మెల్యేని అయిన తనను ఎందుకు అవమానిస్తున్నారని ప్రశ్నించారు. తనను కాదని బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ ఇచ్చిన దళితబంధు జాబితాను మంత్రి ఆమోదించి అధికారులకు ఎలా పంపించారని ప్రశ్నించారు. టిక్కెట్ వచ్చిన అభ్యర్థి మదన్‌లాల్ గిరిజనుడేనని ఆయన తన బావేనని ఆయన గెలుపు ఖాయమని ఈ పరిస్థితుల్లో గిరిజనులైన తమ మధ్య విభేధాలు సృష్టించి ఆమంటల్లో చలి కాసుకుంటున్నారని ఆరోపించారు.

# సెప్టెంబర్ 17 నుంచి బస్సు యాత్ర

హైదరాబాద్, సెప్టెంబర్ 9, :కాషాయ పార్టీ క్యాడర్ లో జోష్ నింపడానికి ప్రణాళికలు రూపొందించింది. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పదాధికారులు, జిల్లా అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల ఇంఛార్జ్ లు ప్రకాశ్ జవదేవకర్, సునీల్ బన్సాల్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఎంపీ సోయం బాపురావు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 17న హైదరాబాద్ విమోచన వేడుకలను పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో తెలంగాణ మూడు వైపుల నుంచి భారీ రథయాత్రలకు ప్లాన్ చేశారు. బాసర నుంచి హైదరాబాద్ వరకు ఒక ముఖ్య నేత నేతృత్వంలో యాత్ర.. సోమశిల నుంచి హైదరాబాద్ వరకు మరో ముఖ్య నేత ఆధ్వర్యంలో యాత్ర.. భద్రాచలం నుంచి హైదరాబాద్ వరకు ఇంకో ముఖ్య నేత లీడ్ చేస్తూ యాత్ర నిర్వహించనున్నారు. 19 రోజుల పాటు నాలుగు వేల కిలోమీటర్ల మేర యాత్రలు సాగనున్నాయి. క్యాడర్ లో జోష్ నింపడమే లక్ష్యంగా బస్సు యాత్రలు నిర్వహిస్తున్నారు. ఎవరు ? ఎక్కడ నుంచి ? బస్సు యాత్రలు చేస్తారనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్ చెరో వైపు నుంచి యాత్ర చేయడం కన్ఫర్మ్ అయ్యింది. మూడో వైపు నుంచి యాత్ర ఎవరు చేయాలనే దానిపై సందిగ్ధత నెలకొంది. బండి సంజయ్, డీకే అరుణ ఇద్దరిలో ఎవరితో బస్సు యాత్ర చేయించాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. బీజేపీ, బీఆర్ఎస్ ఉత్తర, దక్షిణ ధృవాలని.. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం ఒక్కటేనని మండల స్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇటీవలే ఇతర రాష్ట్రాల బీజేపీ ఎమ్మెల్యేలు పర్యటించి క్షేత్రస్థాయి రిపోర్ట్ ను అధిష్టానానికి అందించారు. వారు ఇచ్చిన రిపోర్ట్ లపై సమావేశంలో చర్చించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనన్న నెగటివ్ విమర్శలను తిప్పికొట్టాలని నిర్ణయించారు. సనాతన ధర్మంపై తమిళనాడు ఉదయ్ నిధి వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 11న అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు చేయాలని నిర్ణయించారు. ఈ నెల13న ఉదయం 11 గంటల నుంచి, 14 తేదీ ఉదయం వరకు నిరుద్యోగులకు జరిగిన అన్యాయంపై 24 గంటల పాటు నిరసన దీక్ష నిర్వహించాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 15న సాయుధ పోరాట వీరులను స్మరిస్తూ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించాలని పిలుపునిచ్చారు. 17వ తేదీన ఉదయం అన్ని పోలింగ్ కేంద్రాల్లో జాతీయ పతాకం ఎగురవేయాలని సూచించారు. పరేడ్ గ్రౌండ్ లో అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అమిత్ షా బహిరంగ సభ ఉంటుందని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా కార్యాక్రమాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. వివిధ కారణాలతో ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, బండి సంజయ్, రఘునందన్ తదితరులు సమావేశానికి హాజరుకాలేదు. మొత్తంగా కమలనాథుల ప్రణాళికలు ఘనంగానే ఉన్నా.. ఏ మేరకు కార్యక్షేత్రంలో అమలు చేస్తారో చూడాలి.

ఎన్నికలకు సంబంధించి 22 కమిటీలు తెలంగాణపై బీజేపీ ఫోకస్‌ను క్రమంగా పెంచుతోంది. ఎన్నికలు దగ్గరపడుతోన్న తరుణంలో పావులు కదుపుతోంది. ఇందులో భాగంగానే తెలంగాణ బీజేపీ ఎన్నికల కమిటీలను నియమించే ప్రక్రియను వేగవంతం చేసింది. రాష్ట్ర ఎన్నికల ఇంఛార్జ్ ప్రకాశ్ జవదేకర్, సునీల్ బన్సాల్, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఎన్నికలకు సంబంధించి 22 కమిటీలను వేయాలని నిర్ణయించారు. అందులో కీలకమైన ప్రచార కమిటీ పగ్గాలు ఎవరికి ఇవ్వాలనే దానిపై శుక్రవారం విస్తృతంగా చర్చించారు.బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణను ప్రచార కమిటీ బాధ్యతలు అప్పగించాలని భావిస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీలో స్టార్ క్యాంపెనర్‌గా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పనిచేస్తున్నారు. ఆయనకు ధీటుగా ఆయన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రచార కమిటీ బాధ్యతలు అప్పగిస్తే ఎలా ఉంటుందనే దానిపై చర్చ సాగింది. మునుగోడు ఎన్నికల ఓటమి తర్వాత ఇన్ యాక్టివ్‌గా ఉన్న రాజగోపాల్ రెడ్డిని యాక్టివ్ చేయడానికి ఈ పదవి ఉపయోగపడుతుందని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. అధిష్టానానికి డీకే అరుణ, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రెండు పేర్లను రాష్ట్ర నాయకత్వం పంపినట్లు సమాచారం. ఇక మ్యానిఫేస్టో కమిటీ బాధ్యతలు మాజీ ఎంపీ వివేక్ లేదా కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. మ్యానిఫేస్టో కమిటీలో మాజీ ఐఏఎస్, మాజీ ఐపీఎస్ లకు అవకాశం కల్పించనున్నారు. ఇక మీడియా కమిటీతో పాటు మొత్తం 22 కమిటీలను ప్రకటించడానికి బీజేపీ కసరత్తు చేస్తోంది. ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరిన నేతలను ఖాళీగా ఉంచకుండా పార్టీకి వినియోగించుకోవాలని లెక్కలు వేస్తున్నారు. కమిటీ కసరత్తు దాదాపు పూర్తయ్యింది. అధిష్టానం ఆమోద ముద్ర వేసి విడుదల చేయడమే తరువాయి అన్నట్టుగా ఉంది.దీంతో మొత్తానికి నేతలకు పనివిభజనలో భాగంగా కీలకమైన నేతలందరికీ బాధ్యతలు అప్పగించాలని భావిస్తున్నారు. అయితే ఎవరి పనులు వారు చేసుకుంటారో.. ఒకరి దాంట్లో ఒకరు జోక్యం చేసుకుని చిందరవందర చేసుకుంటారో చూడాల్సి ఉంది. తెలంగాణపై బీజేపీ పెట్టిన నజర్ ఏమేర ఫలిస్తుందో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే

# నేను సైతం ఇబ్రహీంపట్నం అసెంబ్లీ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు

## ఆదిభట్ల మున్సిపాలిటీ బీజేపీ ఫ్లోర్ లీడర్, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పొట్టి రాములు



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి:ఆదిభట్ల మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ పొట్టి రాములు గారు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం అసెంబ్లీ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తును పార్టీ కార్యాలయం ఎన్నికల అసెంబ్లీలా దరఖాస్తుల స్వీకరణ ఇంచార్జులు మాజీ ఎమ్మెల్సీ మార్గం రంగారెడ్డి, దాసరి మల్లేష్ కు కార్యకర్తలతో కలిసి దరఖాస్తు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం మండలంలో మంగళపల్లి పటేల్ గూడా వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ గా ప్రజలకు అందుబాటులో ఉంటే ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తే వ్యవసాయదారులకు అండగా నకాలంలో వాళ్లకు కావాల్సినటువంటి ఎరువులు విత్తనాలు ఉండాలను వ్యవసాయ పనిముట్లను అందుబాటులో ఉంచి వాళ్ళ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న సమయంలోనే ఎంపీ పటేల్ గూడా గ్రామం స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రజల పక్షాన సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతో సర్పంచిగా ఎన్నుకోవడం జరిగింది గ్రామంలో ఉన్నటువంటి యువతకు ఆదర్శంగా నిలబడే యువతని ఉన్నత విద్యావంతులను చేయడం తన బాధ్యతగా భావించి యువత భవిష్యత్తు కోసం మన అంటూ ఒక ముద్ర వేసుకోవడం జరిగింది అదే విధంగా గ్రామంలో ఉన్నటువంటి డ్వాక్రా మహిళలు కోసం పోరాటం చేసి గ్రామంలో ఉన్న నిరుపేదలకు ఇళ్లస్థలాలు పట్టాల కోసం నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలవడం జరిగింది నిరుపేదలకు ఆర్థిక సాయం చేస్తూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటున్న ప్రజాక్షేత్రంలో కరోనా మహమ్మారి కష్టకాలంలో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించి, నిస్వార్థంగా ఆర్థిక సహాయాలు చేసి ప్రజలకు కష్టకాలంలో వారికి తోడుగా నిలిచానని తెలిపారు. ఇబ్రహీంపట్నం అసెంబ్లీ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేయడానికి అన్ని అర్హతలు ఉన్నాయని నేను సైతం పోటికి సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యులు నిట్టు శ్రీశైలం, ఆదిభట్ల మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు శిగ వీరస్వామి గౌడ్, ఉపాధ్యక్షులు సిద్ధగోని గణేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఓబీసీ కార్యదర్శి దండు ప్రభాకర్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సురినేని అభిలాష్ రావు, ఆదిభట్ల మున్సిపాలిటీ ఎస్టి మోర్చా అధ్యక్షులు సభావాత్ రమేష్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రావుల మహేష్, యాదగిరి గౌడ్, తూకోజి సాయికుమార్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మడుపల్లిలో ఉచిత వైద్య శిబిరం



మధిర సెప్టెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి పరిధిలో మడిపల్లి గ్రామం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పీహెచ్ సి వైద్యులు డా. పృథ్వీరాజ్ నాయక్, పారా మెడికల్ సిబ్బంది సంయుక్తంగా మడుపల్లి 7వ వార్డు పరిధి ఆర్ సి ఎం చర్చ్ సమీపమున ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసి ప్రజలుకు రక్త పరీక్షలు తగిన మందులు 7వ వార్డు కౌన్సిలర్ మేడికొండ కళ్యాణి కిరణ్ ఆధ్వర్యంలో ప్రజలకు వైద్య సేవలు అందించినారు ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ ఇంటింటికి పరిసరాల పారిశుధ్యం గురించి ప్రతి ఒక్కరూ ప్రజలను చైతన్య పరిచి ఆరోగ్య వివరించినట్లు తెలిపారు. అదేవిధంగా దోమలు పుట్ట కుండా, దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు పాటించాలి అని, జ్వరం లక్షణాలు వుంటే వెంటనే బస్తీ దవఖానా వైద్యు లను సంప్రదించండి అని సూచించారు. వారం రోజులు పాటు పారా మెడికల్ సిబ్బంది గ్రామంలో వైద్య సేవలు బృందం వారిగా అందించనున్నట్లు డా. పృథ్వి రాజ్ నాయక్ తెలిపారుఈ కార్యక్రమంలో ఆరోగ్య పరివేక్షకులు డెంగీ, మలేరియా నోడల్ పర్సన్ ఆర్ వి సుబ్బలక్ష్మి ఆరోగ్య విస్తరణ అధికారి సనప గోవింద్ హెల్త్ విసిటర్ బి కౌసల్య, సీనియర్ ఎఎన్ఎమ్ డి లీల రెండవ ఎఎన్ఎమ్ చిర్ర సునీలా హెల్త్ అసిస్టెంట్ ఎస్ నాగేశ్వరరావు మెప్మా అంగన్వాడీ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి పాలసీని అమలు చేయాలి

### బి సి సంఘాల ఐక్య వేదిక నాయకులు



మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 09 ,ప్రజాపాలన : బి సి పాలసీని అమలు చేయాలని బి సి సంఘాల ఐక్య వేదిక నాయకులు అన్నారు. శనివారం ఐ బి చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి వలు అంశాలపై వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బి సి పాలసీని అమలు చేయడంలో నిర్లక్ష్య ధోరణి వీడాలని 2010 వ సంవత్సరంలో ప్రజాప్రతినిధులతో చర్చలు జరిపి 210 తీర్మానాలను రూపొందించి పాలసీని అమలు చేస్తామని చెప్పిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ సంవత్సరాలు అవుతున్న ఏ ఒక్క పాలసీ అమలుకు నోచుకున్న దాఖలాలు లేకపోవడం అంటే ఇది బి సి లను మభ్య పెట్టడమే అవుతుంది అన్న విషయం బి సి సమాజం ఆలోచన చేయాలని కోరారు. వెంటనే బి సి ల ఆకాంక్షను నెరవేర్చే బాధ్యత టిఆర్ఎస్ ప్రభుత్వం పై ఉందని అన్నారు. లేని పక్షంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని బి సి ల వ్యతిరేక పార్టీగా ప్రకటించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సంఘం లక్ష్మణ్ బీసీ సీనియర్ నాయకులు బోడెంకి మహేష్ జైపాల్ సింగ్ గజ్జెల్లి వెంకటయ్య కంచర్ల కొమురయ్య చంద్రమౌళి ఆరెంతుల రాజేశం అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో ఎమ్మెల్యే సీటు కైవసం చేసుకుని రాష్ట్రంలో ముఖ్యమంత్రి సీటు కైవసం చేసుకుంటాం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి ఇరు వర్గాలు ఏకమై తాండూరులో ఎమ్మెల్యే సీటు కైవసం చేసుకుని రాష్ట్రంలో ముఖ్యమంత్రి సీటు కైవసం చేసుకుంటామని రాష్ట్ర సమాచార, భూగర్భ గనుల శాఖ మంత్రిశాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. తాండూర్లో భారీ ఊరేగింపు జరిగిన అనంతరం ఆయన బహిరంగ సభలో మాట్లాడుతూ ఎన్నికలలో మంత్రిగా పాల్గొంటానని భారత రాష్ట్ర సమితి పార్టీని గెలిపించడానికి కృషి చేస్తానని జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పార్టీ గెలుపు చేస్తానని ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో కూడా తెలుపుతూ సపోర్ట్ మద్దతుచేస్తానని తాండూరులో ఘనవిజయం సాధించడం ఖాయమని అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ను క్యాబినెట్ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డిని తాండూర్ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించి తాండూరు ప్రాంతంలో భారత రాష్ట్ర సమితి సభ్యుల ఎన్నికల్లో విజయం సాధిస్తుందని చేవెళ్ల శాసనసభ్యులు ఎంపీ రంజిత్ రెడ్డి అన్నారు. రెండు గ్రూపులు ఏకము కావడానికి టిఆర్ఎస్ రాష్ట్ర సమితి ఎందుకు ప్రయత్నించి ఒకటి చేసిందని ఇద్దరు ఎన్నికల కలిసి పనిచేసి విజయం సాధిస్తారని ఆయన అన్నారు. తాండూర్ శాసనసభ్యులు పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ ప్రాంత ప్రజల ఐక్యతను రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో చూపించి ఘన విజయం సాధిస్తామని మహేందర్ రెడ్డి మంత్రిగా ఎన్నికల్లో సాయం అందించి అందించి చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ల సహకారంతో ఘనవిజయం సాధించి తాండూర్ సత్తా చూపిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు శ్రీశైలం రెడ్డి, కర్నూల్ పురుషోత్తం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుశీల్ కుమార్ గౌడ్ రాజు గౌడ్ పట్టణ అధ్యక్షులు నయుం అప్పు తదితరులు పాల్గొన్నారు. ఇంతకుముందు హైస్కూల్ నుండి రైల్వే చౌరస్తా వరకు ప్రజలు ఊరేగింపుగా టపాకులు కాలుస్తూ ఆడుతూ పాడుతూ ఊరేగింపుగా వెళ్లారు. కార్యక్రమంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాండూర్ డిఎస్పి శేఖర్ గౌడ్, సిఐ రాజేందర్ రెడ్డి, రాంబాబు ఎస్సైలు పోలీస్ కానిస్టేబుల్ లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బహిరంగ సభ అనంతరం ఆర్యవైశ్య మండపంలో భోజన ఏర్పాట్లు చేశారు.

## కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్ ఫారూఖ్ ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం




జవహార్ నగర్ (ప్రజాపాలన ప్రతినిధి ) : జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంత్రి చామకూర మల్లారెడ్డి జన్మదిన సందర్భంగా జవహార్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ నూరుద్దిన్ ఫారూఖ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం తలసేమియా పేషంట్స్ కొరకు రక్తదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు స్వచందంగా ముందుకు వచ్చి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కొండల్ ముదిరాజ్ , కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంలో కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ నూరుద్దీన్ ఫరూక్ , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ సాదిక్, మైనార్టీ ప్రెసిడెంట్ రఫిక్ , ప్రధాన కార్యదర్శి ఎండీ మతీన్, సోషల్ మీడియా కన్వీనర్ హైమద్ పాషా, ట్రెజరర్ ఫైజల్, వాయిస్ ప్రెసిడెంట్ జహంగీర్, శంషుద్దీన్, జాయింట్ సెక్రెటరీ తబ్రేజ్ ,మరియు మైనార్టీ సోదరులు పాల్గొనడం జరిగింది.

## చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండించిన తెలుగుదేశం



ఎర్రుపాలెం,సెప్టెంబర్ 9, ప్రజా పాలన ప్రతినిధి:ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు రాజకీయ కక్ష సాధింపు చర్య అని ఎర్రుపాలెం మండల తెలుగుదేశం అధ్యక్షుడు దోమందల సామేలు ఆధ్వర్యంలో నాయకులు అరెస్టును ఖండించారు. మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అణువు అణువునా విలువలతో బ్రతికే నాయకుడని ఆయన కుటుంబానికి అంతా అండగా ఉండాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రజాస్వామ్యం అపహాస్యం అయిందని ఒక విజనరీ నాయకుడైన నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామికమని వారు అన్నారు. ఆంధ్రలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలన్నీ కూడా తాను రాసిన రాజ్యాంగం చచ్చిపోతున్నందుకు బాధపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రాలో చంద్రబాబు నాయుడు పర్యటనలకు,లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజలు పడుతున్న బ్రహ్మ రథాన్ని చూసి ఓర్వలేకనే ఇలాంటి తప్పుడు కేసులు పెడుతున్నారని, తొందరలోనే జగన్ ప్రభుత్వానికి ఆంధ్ర ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఏ కేసులో నోటీసు ఇచ్చారో కూడా తెలియని స్థితిలో పోలీసులు చంద్రబాబునాయుడుకు నోటీసులు ఇస్తున్నారని, నీతి నిజాయితీ కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని దేశంలోనే అత్యంత అవినీతిపరుడు జగన్మోహన్ రెడ్డి అని టిడిపి నాయకులు మండిపడ్డారు .ఈ కార్యక్రమంలో నాయకులు గూడూరు వెంకటేశ్వర రెడ్డి,గురజాల సత్యనారాయణ,వరికోటి రవి,గోసు రామారావు, బుర్ర అనిల్,శీలం నాగిరెడ్డి, వీరమాచినేని నాని, బొగ్గుల సత్యనారాయణ రెడ్డి,కొర్లపాటి శ్రీనివాసరావు,జగన్, బోజెండ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి ఎన్నారై ఫౌండేషన్ వితరణ




బోనకల్, సెప్టెంబర్ 09 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని చొప్పకట్లపాలెం అంగన్వాడీ కేంద్రానికి జిల్లా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ వారి సహకారంతో రూ 25 వేలు విలువచేసే డిజిటల్ క్లాస్ రూమ్ ఉపకరణాన్ని శనివారం అందజేశారు. గ్రామానికి చెందిన తన్నీరు కోటేశ్వరరావు–మాధవి దంపతులు వారి తండ్రి తన్నీరు విశ్వనాథం జ్ఞాపకార్థం ఈ ఉపకరణాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామంలో ఉన్న మరో అంగన్వాడి సెంటర్ కు కూడా త్వరలోనే డిజిటల్ క్లాస్ రూమ్ ఉపకరణాన్ని అందజేస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ సభ్యులు బయ్యన బాబు, తన్నీరు కోటేశ్వరరావు, సుబ్బారెడ్డి, సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బారావు, అంగన్వాడీ టీచర్లు జయమ్మ, రమాదేవి, గ్రామస్తులు తాళ్లూరి రామారావు, ఎడ్లపల్లి కొండలరావు, సామల కొండలరావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, బాలు పుల్లయ్య, తోటకూరి శ్రీనివాసరావు, బొగ్గవరపు రామచంద్రయ్య పాల్గొన్నారు.

## మధిర కోర్టులో రికార్డుస్థాయిలో2636కేసుల పరిష్కారం




మధిర సెప్టెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో కోర్టులో రికార్డు స్థాయిలో పరిష్కారం దిశగా జాతీయ మెగా లోకాదాలతో భాగంగా ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులలో నమోదైన క్రిమినల్ సివిల్ కేసులను న్యాయమూర్తి శ్రీ టీ కార్తీక రెడ్డి అధ్యక్షతన జరిగిన బెంచ్ పరిష్కరించింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీ టీ కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల సందర్భంగా ఎవరూ కూడా హింసను ప్రేరేపించడం కానీ సమాజంలో శాంతిభద్రతలకు విఘాతము కలిగించవద్దని ,ఈ సందర్భంగా కోరుతూ , మెగా లోకాదాలతో అందరూ ఉపయోగించుకొని సమాజంలో సుహృద్భావతారంలో జీవించాలని వ్యాఖ్యానించారుఅదేవిధంగా కేసుల పరిష్కారానికి సహకరించిన న్యాయవాదులు, పోలీసులు, ప్రాసిక్యూషన్ విభాగము , కోర్టు సిబ్బందిని న్యాయమూర్తి అభినందించారు. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 1031 కేసులు పరిష్కారం కాగా 1,73,200 జరిమానా విధించారు. అదేవిధంగా ఆదణపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 1223 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా 2,52,225 జరిమానా విధించారు. 6 సివిల్ కేసులు పరిష్కారం అయినవి. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, నంబూరు జనార్దన్ రావు, సిరిశాల జగన్మోహన్రావు, కట్టా పూర్ణచంద్రరావు, చావలి రామరాజు, దేవరపల్లి సుబ్రహ్మణ్యం ,కావూరి రమేష్, పల్లపోతుల కృష్ణారావు, నెల్లూరు రవి ,జే రమేష్, ఎం సతీష్ ,గంధం శ్రీనివాసరావు, కాకాని విజయ్ కుమార్, టి వెంకట్రావు లతోపాటు కోర్టు సిబ్బంది బి .వెంకన్న ,ఎస్. దివి ,శరత్, బి. హనీషా, ఎస్. గోపాలకృష్ణ , సరయు మరియు పోలీసు సిబ్బంది కక్షిదారులు పాల్గొన్నారు

## ఉప్పల్ బీజేపీ టిక్కెట్‌ను కేటాయించండి: గడ్డం సాయికిరణ్



వేడిపల్లి, సెప్టెంబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి)రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ నుండి బీజేపీ టికెట్ కేటాయించాలని బీజేపీ నాయకులు గడ్డం సాయికిరణ్ దరఖాస్తు చేసుకున్నారు. ఉప్పల్ నుండి బలమైన బీసీ వర్గానికి చెందిన నేతగా గడ్డం సాయికిరణ్ కే ఉప్పల్ బీజేపీ టికెట్ ను ఇవ్వాలని ఉప్పల్ నియోజకవర్గం అన్ని డివిజన్ల సీనియర్ నాయకులు, బీసీ,ఎంబీసీ, వివిధ యువజన సంఘాలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పండితులు మహాదేవభట్ల లక్ష్మణ ప్రసాద్ శర్మ, బిజెపి నాయకులు రాగి వెంకట్ రెడ్డి, పారుపల్లి హనుమంతరావు,నాగుల శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, పీసరి శంకర్, సత్యనారాయణ గౌడ్, ఆవుల సుధాకర్, కొండల్ గౌడ్, అనిల్ గౌడ్, బత్తుల నాగరాజు, రాఘవేంద్ర రెడ్డి, ధనరాజ్ , సంపత్, శేఖర్, గడ్డం వెంకట్ సాయి, నవీన్ రెడ్డి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వల్లే మైనార్టీల అభ్యున్నతికి పాటుపడింది: మిర్యాల వెంకటరమణ గుప్తా



మధిర సెప్టెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో మున్సిపాలిటీలోని 184వ బూత్ ముస్లిం బజార్ నందు బూత్ కమిటీ అధ్యక్షుడు షేక్ రబ్బాని అధ్యక్షతన బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తాలి మాట్లాడుతూ మైనార్టీల అభ్యున్నతికి పాటుపడింది కాంగ్రెస్ పార్టీ అని ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చి ముస్లింలకు విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించారని కెసిఆర్ ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని మోసం చేసి మాయమాటలు చెప్పి నేడు నేను 12 శాతం రిజర్వేషన్ ఇస్తా అని చెప్పలేదు అని ఇంకా ముస్లింలను మోసం చేస్తున్నాడు అన్నారు. ధరణి పోర్టల్ అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ నాయకులు వక్ బోర్డ్ భూములను కబ్జా చేస్తున్నారని మైనార్టీలకు ఇవ్వాల్సిన సబ్సిడీ లోన్లు కూడా ఇవ్వకుండా ఇప్పుడు ఎలక్షన్స్ కోసం జిమ్మిక్కులు చేస్తూ ముస్లింలను ప్రోలోబాలకు గురి చేస్తున్నాడు అన్నారు.. బిజెపి బి టీం బిఆర్ఎస్ పార్టీ అని బిఆర్ఎస్ పార్టీకి వేసిన ప్రతి ఓటు బిజెపికి వెళుతుందని అన్నారు.. ముస్లిం ప్రజానీకం ఇప్పుడైనా మేల్కొని కేసీఆర్ కి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్‌లి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు లిదుంప వెంకటేశ్వర రెడ్డిలి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు లిషేక్ జహంగీర్‌లి కాంగ్రెస్ నాయకులు లిపగిడిపల్లి డేవిడ్, మోదుగు బాబు, మహమ్మద్ రహీంలి డివిజన్ సభ్యులు లిషేక్ నూర్ మొహమ్మద్, బాబర్ ఖాన్ మెహబూబ్, జాఫర్, పటాన్ ఆయుబ్, పఠాన్ యూనిస్ శన్ను, గౌస్, హుస్సేన్, రాము, జహంగీర్, గాలిబ్, మస్తాన్, గౌసుద్దీన్ మొదలగు వారు పాల్గొన్నారు

## అప్రజాస్వామ్యక అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం: పుతుంబాక కృష్ణ ప్రసాద్



మధిర సెప్టెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో చెరుకూరు నాగార్జున వారి ఇంటిదగ్గర జరిగిన సమావేశంలో సీనియర్ నాయకులు ప్రముఖులు చంద్రబాబు అరెస్ట్ నిరసనగా ఖండిస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం, అప్రజా స్వామికం.గతంలో సిబిఐ జగన్ను అరెస్టు చేసినప్పుడు ముందుగా జగన్ను కొన్ని రోజులు పాటు విచారించడానికి ప్రయత్నించింది. విచారణకు సహకరించనప్పుడు అరెస్టు చేయడం జరిగింది. కానీ చంద్రబాబు విషయంలో విచారణకు పిలవకుండానే నేరుగా అరెస్టు చేయడం కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్య. సిఐడి వారు 2021 లోనే కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కానీ ఇంతవరకు చంద్రబాబుని కనీసం విచారణకు కూడా పిలవలేదు.ఇటువంటి న్యాయవిరుద్ధమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం.జీ 20 దేశాల సదస్సులలో తెలుగు ప్రజల ఔన్నత్యాన్ని చాటి చెప్పిన చంద్రబాబుని అరెస్టు చేయటం హేయమైన చర్య. జి20 దేశాధినేతల లో కూడా మన ప్రభుత్వాల పట్ల మన న్యాయవ్యవస్థల పట్ల చులకన భావన ఏర్పడుతుంది. ఇలాంటి చర్యల పట్ల న్యాయవ్యవస్థల మీద ప్రజల్లో నమ్మకం కోల్పోతుంది.

తెలుగు రాష్ట్రాల్లో విజనరీ ఉన్న నాయకుల్ని రాజకీయాలకు ప్రజలకు దూరం చేసే కుట్ర జరుగుతుంది.గతంలో ప్రతిపక్ష నాయకులు పాదయాత్ర చేస్తున్న తరుణంలో వారి స్వేచ్ఛకు భంగం కలగకుండా స్వేచ్ఛనిచ్చారు కానీ ఇప్పుడు ఆ స్వేచ్ఛని అధికార దాహంతో అడ్డుపడుతున్నారుఫ్యాబ్రికేషన్ కేసులతో ఫ్యాబ్రికేషన్ పాలన సాగిస్తున్నారు.లక్షల కోట్ల అవినీతి చేసి 16 నెలలు జైల్లో ఉండి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వారికి చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందని ఈ సందర్భంగా సీనియర్ నాయకులు పి శ్రీ కృష్ణ ప్రసాద్ ,చెరుకూరు నాగార్జున ,గడ్డం శ్రీనివాసరావు, న్యాయవాది నెల్లూరు రవి ,మాదల రామారావు ,వెలగపూడి పూర్ణ తదితరులు, చంద్రబాబు అరెస్ట్ ని తీవ్రంగా ఖండించారు.

## చంద్రబాబు అరెస్టును ఖండించిన బెల్లంపల్లి టిడిపి నాయకులు



మంచిర్యాల బ్యూరో, సెప్టెంబర్ 09, ప్రజాపాలన: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును ఎలాంటి ఆధారం లేకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అక్రమం గా అరెస్టు చేయడం అప్రజాస్వామిక మని బెల్లంపల్లి తెలుగు దేశం పార్టీ నాయకులు అన్నారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అర్ధరాత్రి పోలీసులతో మూకు ఉమ్మడిగా దాడి చేసి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. దీనిని బెల్లంపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఖండిస్తుందని బెల్లంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గద్దల నారాయణ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు సింగరేణి కాలేజెస్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి మణి రామ్ లు. పేర్కొన్నారు. రానున్న కాలంలో వైకాపా ఓటమిని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అంగీకరించినట్లు అయిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని బర్తరం చేసి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలన విధించాలని కేంద్ర ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజక వర్గం ఇంచార్జ్ గద్దల నారాయణ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి మణిరామ్ సింగ్ సిరికొండ కనకయ్య పట్టణ ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య టిఎన్టిసి జిల్లా అధ్యక్షులు ఓ జీవరత్నం గోకర్ణ శేఖర్ ఆయిల్ శంకర్ ఎండి హసన్ ఎస్కే యాసీన్ హరికిషన్ పాండే పుల్లూరి పోశం ఎన్ పుల్లయ్య ఎస్ కే ఇమామ్ బిట్ట గోపాల్ ఎస్ సదానందం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా మధిరలో తెలుగుదేశం శ్రేణులు ధర్నా



మధిర రూరల్ సెప్టెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ అరాచక, విధ్వంసకర పాలన సాగిస్తున్న సైకో జగన్ రెడ్డి తన గొయ్యి తానే తవ్వుకున్నాడని, పోకాలం దాపురించి ఇలాంటి ఉన్మాద చర్యలకు పాల్పడుతున్నాడని, తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, టిడిపి పార్లమెంటరీ అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఘాటుగా విమర్శించారు. నంద్యాలలో ఈరోజు తెల్లవారుఝామున తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడునుఅక్రమంగా,అప్రజాస్వామికంగా అరెస్ట్ చేసినతీరుకు నిరసనగా తెలుగుదేశం శ్రేణులు ఫ్లైఓవర్ బ్రిడ్జి దగ్గర నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో డా.రామనాథం మాట్లాడుతూ ప్రజాస్వామ్య వాదులందరూ ఈ దుర్మార్గపు చర్యను ఖండించాలని కోరారు. రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు మాట్లాడుతూ, లక్ష కోట్లు ప్రజాధనం అవినీతి కేసులో 16 నెలలు జైల్లో చిప్పకూడుతిన్న జగన్ రెడ్డి రాక్షసంగా ప్రవర్తిస్తున్నాడని, ఎఫ్ ఐ ఆర్లో పేరులేకపోయినా భీభత్సవాతావరణం సృష్టించి, తెలుగుదేశం నాయకులను హౌస్ అరెస్ట్ లు చేసి, నియంతలాగా వ్యవహరించి, వేలమంది పోలీసులను మోహరించి, దుర్మార్గంగా చంద్రబాబు గారిని అరెస్ట్ చేసారని విమర్శించారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం కార్యాలయంనుండి వూరేగింపుగా బయలుదేరి, బ్రిడ్జి సెంటర్ లో వాహనాలు నిలిపి రాస్తారొకో చేసి జగన్ మోహన్ రెడ్డి చర్యలను నిరసిస్తూ నినాదాలు చేసారు. తెలుగుదేశం నాయకులు మల్లాది హనుమంతరావు, వేమూరి సునీల్, చెరుకూరి కృష్ణారావు, యలమంచిలి శివ, మార్నీడి పుల్లారావు, యర్రం వెంకటకృష్ణ, మేడా వెంకటేశ్వరరావు, గడ్డం రమేష్, గద్దల ప్రకాశరావు, నంద్రు కనకారావు, ఇంటి చంద్రమౌళి, వాసిరెడ్డి ఉపేంద్ర,వెలగపూడిహనుమంతరావు,మేడేపల్లి రాణి, కోనేరు రాణి, గుదేనరసింహారావు, కర్నాటి శ్రీనివాసరావు, దైవభక్తిని వెంకట్, గుర్రం సుబ్బారావు, నాగులంచ శ్రీనివాసరావు, నందిపాటి చినబాబు, గుంటుపల్లి వేణు, కర్నాటి కిరణ్, కర్నాటి వెంకటేశ్వరరావు, చెరుకూరి నాగార్జున, బెనర్జీ, వట్టికొండ నాగేశ్వరరావు, వేల్పుల కొండ, పరిమి బెంజిమేన్, బెల్లంకొండ రామకోటయ్య, పాశం రామనాథం, ఈదర మోహన్ రావు తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చరిత్రలోఏ మచ్చలేని నాయకుడు చంద్రబాబు

**చంద్రబాబు అరెస్టును ఖండించిన మండల టిడిపి నాయకులు**




బోనకల్, సెప్టెంబర్ 9 ప్రజా పాలన ప్రతినిధి : కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం తెల్లవారుజామున అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 45 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఏ మచ్చా లేని చంద్రబాబు నాయుడును కావాలని ఉద్దేశపూర్వకంగా సైకో ముఖ్యమంత్రి జగన్ అక్రమంగా అరెస్టు చేయించారని అన్నారు. కనీసం ముందస్తు సమాచారం లేకుండా జెడ్ ప్లస్ కేటగిరీ ఉన్న వ్యక్తిని తెల్లవారుజామున మూడు గంటలకు అరెస్టు చేయటం చాలా దారుణం అన్నారు. ఇలాంటి చర్యలతో జగన్ తన స్థాయిని ఇంకా దిగజార్చుకున్నారని, కనీసం ఎఫ్ఐఆర్లో పేరు లేకుండా వ్యక్తిని అరెస్ట్ చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. రోజురోజుకీ తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేక జగన్ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావటం ఖాయమని, ఇలాంటి చర్యలకు ప్రతి చర్య తప్పనిసరిగా అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్లో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రాజారెడ్డి రాజ్యాంగ నడుస్తుందని ఎద్దేవా చేశారు. తమ నాయకుడి 45 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఏనాడూ అవినీతి మచ్చ లేదని,ఇలాంటి అక్రమ కేసులు న్యాయస్థానంలో నిలబడవని తమ నాయకుడు కడిగిన ముత్యం లాగా బయటికి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రైతు అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ, మండల నాయకులు ఏసు పోగు నాగేశ్వరరావు, మండిపూడి గోర్కే,సాదినేని సీతారామకృష్ణ, మామిళ్ళ నరసింహారావు, ఏనుగు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి జూనియర్ కళాశాల ప్రెషర్స్ డే వేడుకలు




మధిర రూరల్ సెప్టెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్థానిక రెడ్డి గార్డెన్స్ ఏర్పాటుచేసిన శ్రీనిధి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి రమేష్ అధ్యక్షతన ప్రెషర్స్ డే వేడుకలు ఘనముగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులు డి సత్యనారాయణ రెడ్డి కళాశాల చైర్మన్ అనిల్ కుమార్ నెహ్రూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ చైర్మన్ అనిల్ కుమార్ నెహ్రూ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని, ఒక లక్ష్యంతో తమ ప్రణాళికలను తయారుచేసుకొని, దానిని తూచా తప్పకుండా పాటించాలని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జబర్దస్త్ యాదమ్మ రాజు టీం ముఖ్య ఆకర్షణీయంగా తమ స్కిట్లతో విద్యార్థిని విద్యార్థులను ఆటపాటల ద్వారా ఉల్లాసంగా గడిపినారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్యాం ప్రసాద్ మరియు కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామిదేవాలయం అన్నదానం



మధిర సెప్టెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శనివారం నాడు వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అ న్న గోవిందం జరుగును. ఈరోజు అన్నదానం దాతలు అత్యం మల్లికార్జున రావు జ్ఞాపకార్థం వారి ధర్మపత్ని శ్రీమతి మోహిని కుమారుడు కోడలు మహేష్ పూజిత శ్రీమాన్ గుండెల సూర్యప్రకాశ్ రావు కుమారుడు– కోడలు హరి గుప్త సంతోషి, శ్రీమాన్ నారికి మిల్లి విజయకుమార్ ధర్మపత్ని సుధా,కుమారుడు అక్షయ్ కార్తీక్ ,కుమార్తె ఆద్య, మువ్వ పురుషోత్తం ధర్మపత్ని ప్రభావతి వారి ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, పుల్ల ఖండం చంద్రశేఖర్ , మువ్వా పురుషోత్తం తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు ని అక్రమ అరెస్టుపై ఖండన



ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చింతకింది చక్రపాణి మాట్లాడుతూ 45 సంవత్సరాల రాజకీయ అనుభవం ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రిగా అపార అనుభవం కలిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేయడం దుర్మార్గం అని ఆయన అన్నారు. రాజకీయాల్లో ప్రత్యక్ష పరోక్షంగా అనుభవం కలిగినటువంటి వ్యక్తి మచ్చలేని నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఇలాంటి వ్యక్తిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్టు చేయించడం సోషనీయం ఆయన దియబెట్టారు. ఇలాంటి నాయకుడు ఎన్ని అక్రమ అరెస్టు చేసిన చివరకు ధర్మమే గెలుస్తుంది తిరిగి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయడం ప్రజలకు ప్రజలకు సేవ చేయడం జరుగుతుంది ఈ సైకో ముఖ్యమంత్రిని ప్రజలు తొందరలోనే ఇంటికి పంపడం తదుపరి జైలు పోవడం కూడా ఖాయమే చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షులు జక్కా రామ్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ బొమ్మ కంటి అశోక్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరాల శేఖర్ రావు ప్రభాకర్ గరిగ వెంకటేష్ గౌడ్ ఇమ్మడి ఇబ్రహీం రాందాస్ గౌడ్ మంగళ శ్రీనివాస్తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## చంద్రబాబును అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య

**దెందు కూర్ సొసైటీ అధ్యక్షులు**

**కోటా వెంకట కృష్ణసర్పంచ్ కోటా విజయ శాంతి**

మధిర రూరల్ సెప్టెంబర్ 9 ప్రజాపాలన ప్రతినిధి మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయటాన్ని దెందుకూరు సొసైటీ అధ్యక్షులు కోటా వెంకట కృష్ణ సర్పంచ్ విజయ శాంతి తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు నాయుడు 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎటువంటి అవినీతి ఆరోపణలు లేవన్నారు. కావాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు కుటుంబాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని వీరు ఆరోపించారు. అక్రమ అరెస్టులకు చంద్రబాబు నాయుడు భయపడరన్నారు. సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన ఘనత చంద్రబాబుదే నన్నారుమాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలన్నారు .



## రామంతాపూర్లో వాగ్దేవి డిగ్రీ కాలేజ్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, సెప్టెంబర్ 9 (ప్రజాపాలన ప్రతినిధి): రామంతాపూర్ డివిజన్ డీమార్ట్ వెనుక నూతనంగా ఏర్పాటు చేసిన వాగ్దేవి డిగ్రీ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పల్, రామంతాపూర్ విద్యార్థులకు నూతనంగా ఏర్పాటు చేసిన వాగ్దేవి డిగ్రీ కాలేజ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాగ్దేవి డిగ్రీ కాలేజ్ చైర్మన్ ఆర్. సురేష్ గౌడ్, కళాశాల అధ్యాపక బృందం, బీఆర్ఎస్ నాయకులు గరిక సుధాకర్, బద్దం భాస్కర్ రెడ్డి, ఎండి. ముస్తాక్, తుంగ బాలు తదితరులు పాల్గొన్నారు.



## నార్త్ లో మళ్ళీ భారీ వసూళ్లు కొడుతున్న షారుఖ్.!




బాలీవుడ్ స్టార్ హీరో బాద్షా షారుఖ్ ఖాన్ హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రం "జవాన్" హవా ఇప్పుడు వరల్డ్ వైడ్ నడుస్తుంది. మరి షారుఖ్ ఖాన్ తన గత చిత్రం "పఠాన్" తో మాసివ్ కం బ్యాక్ ని తాను అందుకోగా దాని తర్వాత చేసిన ఈ సినిమా దానికి మించి సెన్సేషనల్ బాక్సాఫీస్ పెర్ఫామెన్స్ ని అయితే అందుకుంది. మరి ఈ చిత్రం కూడా పఠాన్ తరహాలోనే ఎలాంటి చేంజ్ లేకుండా సాలిడ్ పెర్ఫామెన్స్ ని బాక్సాఫీస్ దగ్గర కనబరుస్తుంది. మరి నార్త్ బెల్ట్ లో అయితే ఈ చిత్రం మొదటి రోజే 66 కోట్లకి పైగా భారీ వసూళ్లు ఓపెనింగ్స్ సాధించగా రెండో రోజు అయితే 46 కోట్లకి పైగా వసూలు చేసింది. దీనితో ఈ చిత్రం ఒక్క హిందీ వసూళ్లే రెండు రోజుల్లో 111 కోట్లకి పైగా రాబట్టేసింది. దీనితో హిందీ నుంచి జస్ట్ రెండు రోజుల్లోనే 100 కోట్ల క్లబ్ లో ఈ సినిమా చేరిపోయింది. మొత్తానికి అయితే షారుఖ్ మళ్ళీ తన రికార్డ్స్ తానే బ్రేక్ చేసుకుంటాడో లేదో చూడాలి.

## మాస్ అండ్ క్లాసీగా "ఆదికేశవ" ఫస్ట్ సింగిల్.!




మెగా యంగ్ హీరో పంజా వైష్ణవ్ తేజ్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్ గా దర్శకుడు శ్రీకాంత్ రెడ్డి తెరకేకించిన ఇంట్రెస్టింగ్ చిత్రం "ఆదికేశవ". మరి ఈ చిత్రంతో మంచి మాస్ ఇమేజ్ ని కూడా టార్గెట్ చేసిన వైష్ణవ్ తేజ్ ఇప్పటికే టీజర్ పోస్టర్ లతో మంచి హైప్ ను అందుకున్నాడు. ఇక ఈ సినిమా నుంచి మేకర్స్ అయితే ఇపుడు ఫస్ట్ సింగిల్ ని రిలీజ్ చేశారు. ఇపుడు మంచి ఫామ్ లో ఉన్న తమిళ సంగీత దర్శకుడు జీవి ప్రకాష్ ఈ చిత్రానికి సంగీతం అందించగా తాను ఇచ్చిన ఈ సినిమా ఫస్ట్ సింగిల్ అయితే మంచి క్లాస్ అండ్ మాస్ గా ఉందని చెప్పాలి. రామజోగయ్య శాస్త్రి ఇచ్చిన సాహిత్యం అలాగే రాహుల్ సిప్లిగంజ్ గాత్రంతో మంచి మాస్ గా ఈ సాంగ్ అనిపిస్తుండగా విజువల్ పరంగా చాలా రిచ్ గా ఈ సాంగ్ విదేశాల్లో కనిపిస్తుంది. అలాగే వైష్ణవ్ మరియు శ్రీలీల ల కెమిస్ట్రీ మెయిన్ గా ఇద్దరూ కూడా తమ డాన్స్ స్టెప్స్ తో ఇంప్రెస్ చేసారని చెప్పొచ్చు. మొత్తానికి అయితే ఆదికేశవ ఫస్ట్ సాంగ్ బాగానే ఉంది. ఇక ఫుల్ ఆల్బమ్ ఎలా ఉంటుందో చూడాలి.

## కారంచేడు అమ్మాయితో అభిరామ్ పెళ్లి నిశ్చయం!




దగ్గుబాటి కుటుంబం ఇంట మళ్లీ పెళ్లి భాజాలు మోగబోతున్నాయా? రామానాయుడు ముద్దుల మనవడు... సురేష్ బాబు తనయుడు అభిరాం పెళ్లి కోడుకు కాబోతున్నాడా? అంటే అవుననే తెలుస్తోంది. మరి వధువు ఎవరు? అంటే రామానాయుడు కుటుంబానికి చెందిన చాలా దగ్గర బంధువని తెలిసింది. దివంగత రామానాయుడు తమ్ముడు మనవరాలినే ( సురేష్ బాబు చెల్లెలు కుమార్తె) అభిరాం పెళ్లాడబోతున్నాడుట. ప్రస్తుతం దగ్గుబాటి కుటుంబం పెళ్లి హడావుడిలోనే పడినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అమ్మాయి మాస్ కమ్యూనికషన్ చేసిందని సమాచారం. ఆ కుటుంబం కారంచేడులో ఉంటుందిట. మరి ఇది ప్రేమ వివాహమా? పెద్దల కుదిర్చిన పెళ్లా? అంటే ప్రేమ వివాహంగానే తెలుస్తోంది. అభిరాం-అమ్మాయి ఇద్దరు చిన్నప్పటి నుంచి ఇష్టపడుతున్నారుట. ఆవిషయం పెద్దలకు తెలియడంతో వివాహ బంధంతో ఒకటి చేయాలని నిశ్చయించినట్లు సన్నిహితుల నుంచి తెలిసింది. అలాగే వాళ్లిద్దరి పెళ్లి చేయాలని రామానాయుడు కూడా అనుకునేవారుట. ఆయన కోరిక కూడ ఈ రకంగా నెరవేరుతుందని చెప్పొచ్చు. వివాహం భారత్ లో కాకుండా విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఆ దేశం శ్రీలంక అని తెలిసింది. ఆదేశంలో ఓ అందమైన ప్రదేశంలో ఈ పెళ్లికి సన్నాహాలు చేస్తున్నారుట. అలాగే పెళ్లి తేదీ కూడా నిర్ణయించారుట. డిసెంబర్ 6న వివాహం జరుగుతుందని సమాచారం. ఇక పెళ్లి శుభ లేఖ చాలా స్పెషల్ గా డిజైన్ చేయిస్తున్నారుట. కారంచేడులోని రామానాయుడు ఉన్న పాత ఇల్లు అప్పట్లో ఎలా ఉండేదో అలాగే పెళ్లి శుభలేఖల మీద అచ్చు వేయిస్తున్నారుట. ఆ కుటుంబానికి అనుబంధంగా ఉన్న మరికొన్ని గుర్తులు కూడా శుభలేఖలో కనిపించనున్నాయట. ప్రస్తుతం పెళ్లి కుమార్తె కుటుంబం మొత్తం కారంచేడులోనే ఉంటుందిట. అక్కడ భారీగా ఆస్తులు ఉండటంతో అక్కడే స్థిరపడినట్లు తెలుస్తోంది. ఇక అభిరాం ఇటీవలే 'అహింస' సినిమాతో హీరోగా పరిచయమైన సంగతి తెలిసిందే. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాన్నివ్వలేదు. ప్రస్తుతం రెండవ సినిమా పనుల్లో ఉన్నారు. ఇంతలో అభిరాం పెళ్లి వార్త టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది.

## నవాజుద్దీన్ మాజీ భార్యపై దుబాయ్ ప్రభుత్వం వేటు!




బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్దిఖి- అతని భార్య అలియా మధ్య వివాదాలు ఆ మధ్య దేశ వ్యాప్తంగా ఎంత సంచలనమయ్యాయో తెలిసిందే. నవాజుద్దీన్‌పై ఏకంగా అత్యాచారం కేసు కూడా ఫైల్ చేసింది అలియా. దుర్వినియోగం-అవిశ్వాసం - పిల్లల్ని తిరస్కరించడానికి వివిధ సెక్షన్ల కింద కేసులు పెట్టి నానాయాగీ చేసింది. ప్రతిగా ఇద్దరు విడాకులతో వేరయ్యారు. ఆ తర్వాత ఆమె దుబాయ్ లో స్థిరపడింది. అలాగే కొత్త బోయ్ ఫ్రెండ్ తో కొత్త జీవితం మొదలు పెట్టినట్లు వార్తలొచ్చాయి. ఇది కేవలం ప్రచారం మాత్రమే అందులో వాస్తవాలు తెలియాల్సి ఉంది. అయితే తన జీవితంలో పిల్లలు కన్నా ఎవరూ ఎక్కువ కాదని చాలా సందర్భాల్లో అలియా తెలిపింది. ఇలా సంతోషంగా సాగిపోతున్న అలియా జీవితంలో దుబాయ్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. తాజాగా అలియా పై దుబాయ్ ప్రభుత్వం అనర్హత వేటు వేసింది. తన పిల్లల చదువుల కోసం దుబాయ్‌లో ఉన్న ఆలియాకు సెప్టెంబర్ 7న దుబాయ్ అద్దె వివాదాల అధికారులు ఎవిక్షన్ నోటీసును అందించారు. అలాగే అదనంగా దుబాయ్ ప్రభుత్వం నుండి బహిష్కరణ నోటీసు కూడా అందింది. ఆమె 27,183,00 దిర్హామ్‌లు చెల్లించడంలో విఫలమవ్వడంతో ఈనోటీసులు జారీ అయ్యాయి. ఆమె బహిష్కరణ చట్టపరమైన చర్యకు దారి తీస్తుంది. ఇకపై అలియా దుబాయ్ లో ఉండాలంటే చట్టపరంగా చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించిన తర్వాతే అక్కడ ఉండటానికి అర్హురాలు అవుతుంది. లేదంటే ఇండియా తిరుగు ప్రయాణం తప్పదు. మరి ఈ వివాదంపై అలియా స్పందన ఎలా ఉంటుందో చూడాలి. ఇక నవాజుద్దీని సైంధవ్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమవుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో ఆయన ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. అలాగే బాలీవుడ్ లో పలు సినిమాలతో బిజీగా ఉన్నారు. మరి మాజీ భార్య దుబాయ్ బహిష్కరణపై ఆయన కామెంట్ ఏదైనా ఉంటుందా? అన్నది చూడాలి.


## సంక్రాంతి సినిమాలు.. సలారే డిసైడ్ చేయాలి



తెలుగు చిత్ర సీమకు సంక్రాంతి పెద్ద సీజన్. ఒకే సారి మూడు నాలుగు చిత్రాలు ముగ్గుల పండక్కి వచ్చినా.. సినిమా బాగుంటే చాలు ఆదరించి ఆశీర్వదిస్తుంటారు ప్రేక్షక దేవుళ్లు. సినిమా మరింత కాస్త ఎక్కువ బాగుంటే.. కాసుల వర్షమే. అందుకే ఈ ముగ్గుల పండగ బరిలో.. బాక్సాఫీస్ ముందు అదరగొట్టేందుకు స్టార్ హీరోలతో పాటు యువ కథానాయకులు ఉవ్విళ్లూరుతుంటారు. అలానే ఈ సీజన్ బెర్త్ కన్ఫామ్ చేసుకోవడం కోసం చాలా కాలం ముందు నుంచే ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ ప్రతీసారి ఈ సీజన్ కోసం ముందుగా ఎన్ని సినిమాలు కర్చీఫ్ లు వేసిన.. . తీరా ఆ సమయానికి కొంతమంది వెనక్కి తగ్గడం, రేసులోకి కొత్త వారు రావడం జరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు 2024 సంక్రాంతిలోనూ ఇదే రిపీట్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అసలు రాబోయే ముగ్గుల పండక్కి దాదాపు అరడజను సినిమాలు బెర్త్ లు ఖరారు చేసుకున్నాయి. మహేశ్‌బాబు గుంటూరు కారం, రవితేజ ఈగల్, నాగార్జున నా సామిరంగ, తేజ సజ్జా హను-మాన్‌తో పాటు విజయ్ దేవరకొండ - పరశురామ్ చిత్రాలు ఈ సంక్రాంతికే రిలీజ్ ను ఇప్పటికే కన్ఫామ్ చేసుకున్నాయి. అలాగే ప్రభాస్ కల్కి కూడా ఈ పండగ లక్ష్యంగానే రెడీ అవుతున్నాయి. వీటిలో హనుమాన్ తప్ప మిగతా వన్నీ కూడా చిత్రీకరణ దశలోనే ఉన్నాయి. మరి ముగ్గుల పండగకి ఇంకా నాలుగు నెలల సమయం మాత్రమే మిగిలి ఉంది. మరి ఆలోగా తమ షూటింగ్ లను పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ అయ్యే సినిమాలు ఏంటనేది ఇప్పుడు ఇంట్రెస్టింగ్ గా మారింది. అదే సమయంలో ఇప్పుడంతా ఇండస్ట్రీలో సలార్ రిలీజ్ డేట్ కూడా హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. ఈ నెల చివర్లో రావాల్సిన ఈ సినిమా వాయిదా పడింది. దీంతో ఈ చిత్రం కొత్త రిలీజ్ డేట్ ఎప్పుడనేది ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే ముందున్న పండగలన్నీ కూడా ఇప్పటికే మిగతా సినిమాల రిలీజ్ డేట్ లతో భర్తీ అయిపోయాయి. ఒకవేళ ఏదో ఒక పండగనే లక్ష్యంగా సలార్ బరిలోకి దిగితే.. మిగిలిన చిత్రాల రిలీజ్ డేట్లు సర్దుబాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. చిన్న హీరోల సినిమాలే కాదు, పెద్ద హీరోల సినిమా రిలీజ్ డేట్లు కూడా.




## పవన్ "ఓజి" పై లేటెస్ట్ అప్డేట్.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్ గా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "ఓజి" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం షూటింగ్ ఆల్రెడీ చాలా వరకు కంప్లీట్ కాగా ఈ సినిమా ఒక్క ఇండియా లోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా షూటింగ్ జరుపుకుంటుంది. ఇక ఈ చిత్రం విషయంలో పవన్ కూడా చాలా ఏళ్ల తర్వాత హైదరాబాద్ కానీ ఇండియా కానీ వదిలి వేరే దేశాల్లో షూటింగ్ చేసింది కూడా చాలా తక్కువ మరి ఇది ఇపుడు "ఓజి" కి రాగా మేకర్స్ అయితే గత కొన్ని రోజులు నుంచి థాయిలాండ్ ఇతర ప్రాంతాల్లో లొకేషన్స్ ని లాక్ చేసుకోగా ఇక ఈరోజు నుంచి అయితే బ్యాంగ్ కాక్ లో షూట్ స్టార్ట్ అయ్యినట్టుగా కన్ఫర్మ్ అయ్యింది. మరి ఇపుడు సినిమా షూట్ 60వ రోజుకి చేరుకున్నట్టుగా సినిమా డిఓపి రవిచంద్రన్ తెలిపారు. దీనితో ఓజి షూట్ మళ్ళీ రీస్టార్ట్ అయ్యింది అని చెప్పాలి.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989